ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
బుధవారం, ఆగష్టు 20, 2025 | సంచిక 336 | వెల - 7
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# ఒక ఛాయాచిత్రం వేయిభావాల నేత్రం

## వేల కథనాలకు సరిసాటి ఓ చిత్రం


### ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో ఆలపాటి

**విజయవాడ, (నినాద):** ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపంలో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమా ర్ అన్నారు. 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.

వివరాలు 2లో..

# కాంగోలో కిరాతకం

## కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత



ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు-దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడిరచారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు.

వివరాలు 2లో..



## పేదరిక నిర్మూలనే

# పి-4 లక్ష్యం

### సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష

### గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి

### ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది

### మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు

*పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు.*

**అమరావతి (** సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటుంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటుంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సు న్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచం లోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి

▸▸వివరాలు 2లో

## సోషల్ మీడియాలో

# దుష్ప్రచారంపై కఠిన చర్యలు



### అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం

### వైసిపి దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం

### హోంమంత్రి వంగలపూడి అనిత

**అమరావతి, ):** సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండిరగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అనంతరం బాధ్యులపై

▸▸వివరాలు 2లో

## శక్తి యాప్ మహిళలకు

# రక్షణ కవచం

### ఆపదలో ఉంటే శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చు

### మహిళలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

### మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ




**విజయవాడ, (** శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ అన్నారు. విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం 'మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ, సాధికారతపై జిల్లా స్థాయి అవగా హన సమావేశం' జరిగింది. ఎన్టీయార్ జిల్లా మహి ళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత సంస్థ, ఉమెన్స్ స్టడీ సెంటర్ కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటు వంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చన్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీవల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం పెంచుకోవాలన్నారు. అవసరమైన సమయంలో ప్రభుత్వ హెల్ప్ లైన్స్, చట్టపరమైన రక్షణను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు

▸▸వివరాలు 2లో

## అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

### ఆరువేల విద్యార్థి వీసాల రద్దు



**వాషింగ్టన్:** సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను

▸▸వివరాలు 2లో

## భారీ వర్షాలకు గోదావరికి...

# వరద ఉధృతి

### పాపికొండల విహార యాత్రకు అధికారుల బ్రేక్

### వాగులు, వంకలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎడ తెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని దాదాపుగా అన్ని నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలాగే పాపికొండల విహార యాత్రను సైతం తాత్కాలికంగా నిలిపివేశారు. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నదిలో వరద నీటి ప్రవాహం పెరుగుతుంది.*




వివరాలు 2లో..

**విజయవాడ, :** అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో సైతం భారీగా వర్షం కురుస్తుంది. దీంతో ఆ ప్రాంతాల్లోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శబరి, గోదావరితోపాటు దాని ఉప నది శబరిలో సైతం నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కూనవరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి నది ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో చింతూరు వద్ద శబరి నది ప్రమాదకరంగా మారింది. కూనవరం మండలం కొండ్రాజుపేట వద్ద కాజ్ వేపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. వరరామచంద్రాపురం మండలం అన్నవరం వాగు, జల్లివారి గూడెం వాగులు పొంగడంతో ఆ ప్రాంతాలోని రహదారులు మునిగాయి. ఇక చింతూరు మండలంలో సోకు లేరు వాగు పొంగడంతో.. వీఆర్ పురం మండలం వైపునకు రాకపోకలు నిలిచి పోయాయి. మరో వైపు భారీ వర్షాలు, వరద నీరు పోటెత్తడంతో.. కృష్ణా నదికి వరద ప్రవాహం

## బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

### ఇద్దరు సిక్కుల ఊచకోత




**లండన్, :** బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద

▸▸వివరాలు 2లో

## హైదరాబాద్‌లో

# మరో దుర ఘటన

### వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్

### హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం




## ఇండియా కూటమి

# పోటీ అభ్యర్థి

### ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

### ఉదయం సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు



**న్యూఢిల్లీ, ():** ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం

▸▸వివరాలు 2లో


## కాళేశ్వరం కమిషన్‌పై

# హైకోర్టులో సవాల్

### నివేదికపై స్టే ఇవ్వాలని కెసిఆర్, హరీష్ రావు పిటిషన్లు

### త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు

### హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ



**హైదరాబాద్, ():** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకో ర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను

▸▸వివరాలు 2లో

## వివేకా హత్య కేసును

# లోతుగా దర్యాప్తు చేయాలి

### సుప్రీంలో సునీత లాయర్ వాదన

### సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్



**న్యూఢిల్లీ, (:** వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్దార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడిరచారు. సునీత దంపతులతోపాటు రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా

▸▸వివరాలు 2లో

# పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం


**సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష**

**గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి**

**ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది**

**మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్నిప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**అమరావతి, ఆగస్టు 19() :** పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుంది.త ొలిదశలో 15 లక్షల బంగారు కుటుం బాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్ర మాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతి నిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గద ర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేకభే టీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినా దం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలా మంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... వీరీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే వీరికు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివ రించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది



రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు-ంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు క-÷%-%టటె-ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడిరచారు.

# భారీ వర్షాలతో గోదావరికి వరద ఉధృతి

**పాపికొండల విహారయాత్రకు అధికారుల బ్రేక్**

**వాగులు,వంకలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**



**విజయవాడ,ఆగస్టు 19() :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని దాదాపుగా అన్ని నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహి స్తున్నాయి. అలాగే పాపికొండల విహార యాత్ర ను సైతం తాత్కాలికంగా నిలిపివేశారు. అల్పపీ డన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నదిలో వరద నీటి ప్రవాహం పెరుగుతుంది. అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో సైతం భారీగా వర్షం కురుస్తుంది. దీంతో ఆ ప్రాంతా ల్లోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహి స్తున్నాయి. శబరి, గోదావరితోపాటు- దాని ఉప నది శబరిలో సైతం నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కూనవరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి నది ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో చింతూరు వద్ద శబరి నది ప్రమాదకరంగా మారింది. కూనవరం మండలం కొండ్రాజుపేట వద్ద కాజ్ వేపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. వరరామ చంద్రాపురం మండలం అన్నవరం వాగు, జల్లివారి గూడెం వాగులు పొంగడంతో ఆ ప్రాంతా లోని రహదారులు మునిగాయి. ఇక చింతూరు మండలంలో సోకు లేరు వాగు పొంగడంతో.. వీఆర్ పురం మండలం వైపునకు రాకపోకలు నిలిచి పోయాయి. మరో వైపు భారీ వర్షాలు, వరద నీరు పో-టె-త్తడంతో.. కృష్ణా నదికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ నేప థ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ స్పందిం చింది. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద పరిస్థితి ఉధృ తంగా ఉంది. దీంతో మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుత ఇన్ ఔట్ 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమ త్తమైంది. ఆ క్రమంలో కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అలాగే లంక గ్రామ ప్రజలు అప్ర మత్తంగా ఉండాలి కోరింది. అందులో భాగంగా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయ వద్దని సూచించింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులు జల కళను సంతరించు కున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్టల నుంచి నీటిని ఉన్నతాధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. ఆ క్రమంలో పలు జలాశాయాల్లోని నీటి వివరాలు మంగళవారం అధికారులు వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి వరద ఉధృతి పెరుగుతొంది. ఉదయం 6.00 గంటలకు ప్రకాశం బ్యారేజీ నుంచి 3,22 000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు- అధికారులు తెలిపారు. అలాగే కృష్ణ తూర్పు, పశ్చిమ కాలువలకు 3,837 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు- వివరించారు. ఇక బ్యారేజ్ వద్ద 10.5 అడుగుల నీటిమట్టాన్ని మెయింట్కెన్ చేస్తున్నట్లు- అధి కారులు స్పష్టం చేశారు. శ్రీశైలం జలాశ యానికి మరోసారి వరద ఉధృతి పెరిగింది. దీంతో జలాశయం 10 రేడియల్ క్రస్ట్ గేట్లు-.. 12 అడుగులు మేర ఎత్తివేశారు. ఇన్ ఫ్లో: 3,73,024 క్యూసెక్కులు.. ఔట్ లో : 3,70,158 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల వరకు నీరు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం: 197.4617 టీఎంసీలు ఉంది. అలాగే కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. కర్నూలు జిల్లాలోని సుంకేశుల డ్యామ్‌కు వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో డ్యామ్‌లోని 20 గేట్లను అధికారులు ఎత్తివేశారు. 1, 40, 00 క్యూసెక్కులు కాగా.. అవుట్ 1, 36, 587 క్యూసెక్కులుగా ఉంది. డ్యామ్‌లో పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 0. 8608 టీ-ఎంసీలు. ఇక కేసీ కెనాల్‌కు 2180 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ వద్ద క్రమంగా వరద ఉధృతి పెరుగు తోంది. స్పిల్ వే వద్ద 31.680 విరీ.. అలాగే అప్పర్ కాపర్ డ్యామ్ వద్ద 32.310విరీ మేరకు నీటి మట్టం చేరింది. ఇక స్పిల్ వే ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రాజమండ్రి సవిరీపంలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి నది వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ఇప్పటికే 10.50 అడుగులకు నదిలో నీటిమట్టం పెరిగింది. దీంతో బ్యారేజ్‌లోని 175 గేట్లు- అధికారులు స్వల్పంగా ఎత్తారు. బ్యారేజ్ నుంచి 8.23 లక్షల క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేశారు. కర్నూలు జిల్లా మంత్రాల యంలోని తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహి స్తోంది. మంత్రాలయం ఆలయం సవిరీపంలోని గంగమ్మ గుడి మెట్ల విరీద వరకు వరద నీటి ప్రవాహం వచ్చి చేరింది. దీంతో తుంగభద్రకు తరలి వచ్చిన భక్తులను శ్రీరాఘవేంద్ర స్వామి దేవాలయం అధికారులు అప్రమత్తం చేశారు. ఆ క్రమంలో తుంగభద్రలో నదిలోకి స్నానాలకు వెళ్లొద్దని భక్తులను శ్రీమఠం అధికారులు హెచ్చరించారు. అలాగే తుంగభద్ర నది వద్ద ప్రత్యేక సిబ్బందిని మంత్రాలయం మఠం అధికారులు ఏర్పాటు- చేశారు.

# శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం

**ఆపదలో ఉంటే శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చు**

**మహిళలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి**

**మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్.రాయపాటి శైలజ**




**విజయవాడ, ఆగస్టు 19() :** శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ అన్నారు. విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం 'మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ మరియు సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సమావేశం' జరిగింది. ఎన్టీయార్ జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత సంస్థ, ఉమెన్స్ స్టడీ సెంటర్ - కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటువంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్ లో సహాయం కోరవచ్చున్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీ-వల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం పెంచుకోవాలన్నారు. అవసర మైన సమయంలో ప్రభుత్వ హెల్ప్ లైన్స్, చట్టపం మైన రక్షణను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ విరీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు- సృష్టించి అపవాదులు వేయడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ప్రత్యేక రక్షణ కోసం 181 హెల్ప్ లైన్ ద్వారా తక్షణ సహాయం పొందాలని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలు, కార్యక్రమాలు నిర్వహిస్తుందని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఇప్పటికీ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగు తున్నాయని, వాటి నివారణకు క్షేత్రస్థాయి నుండి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు. ఆడపిల్లలు, మహిళలపై అన్యాయాలు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పది మందికిపైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ఐసీసీ ఉండాలని డాక్టర్ రాయపాటి అన్నారు. పని ప్రదేశంలో మహిళా ఉద్యోగులు గౌరవంగా, భద్రంగా పనిచేసే వాతావరణం కల్పించడం ఆయా సంస్థల యాజమాన్యల బాధ్యత అని తెలిపారు. మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు, బాలికల కష్ట సమయంలో సురక్షిత ఆశ్రయం, సహాయం పొందడానికి ఆశ్రయ గృహాలు, శక్తి సదన్ లు, సఖి సెంటర్లు, చైల్డ్ హెూమ్స్ ఉపయోగపడుతున్నాయన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ లో అన్ని సేవలు ఒకే చోట లభిస్తాయన్నారు. విద్యా ర్థులు తమ చదువు, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ప్రేరణనిచ్చారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, తాజాగా ప్రారంభించిన 'స్త్రీశక్తి పథకం' వాటిలో ముఖ్యమైనదన్నారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్, మహిళ పథకాలపై అవగాహన పెంచేలా రూపొందించిన పోస్టర్ ను డాక్టర్ రాయపాటి శైలజ విడుదల చేశారు. కార్యక్రమంలో రాధాకుమారి, జిల్లా మహిళా,శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి షెక్ రుఖ్సానా సుల్తాన్ బేగమ్, మహిళా కమిషన్ కార్యదర్శి అనురాధ, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, కార్యదర్శి,ప్రతినిధి టీ-.శ్రీనివాస్, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ పరుగులు

**పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక జారీ**

**విజయవాడ, ఆగస్టు 19() :** ఎగువ నుంచి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. కృష్ణమ్మ ఉగ్రరూ పం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాం గం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయు గుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాట నుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఎపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

## రాజమహేంద్రి వద్ద గోదావరి ఉరకలు

**పోటెత్తి ప్రవహిస్తున్న ఉపనదులు**

**రాజమండ్రి, ఆగస్టు 19() :** ఎగువ ప్రాంతాల్లో నుండి చేరుతోన్న వరదకు గోదావరి ఉప్పొంగుతోంది. రాజమహేంద్రవరం వద్ద నది ఉరకలేస్తుంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. దీంతో అధికారులు డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు ... భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమ ట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 80.5 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీ-ఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. కోనసీ మలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడి లంక, జి.పెదపూడిలంక, పెదమల్లంక, ఆనగారిలంక, అయోధ్యలంక, మర్రి మూల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి భారీగా ప్రవహిస్తోంది. స్పిల్‌వే ఎగు వన 31.68 మీటర్లు, దిగువన 23.07 మీటర్ల నీటిమట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

**వేల కథనాలకు సరిసాటి ఓ చిత్రం**

**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంలో ఆలపాటి**

**విజయవాడ, ఆగస్టు 19() :** ఒక ఛాయాచిత్రం వేయి భావాలనేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీమన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకుఫొటోల రూపంలో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సీ ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీ-లకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటోగ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి ఫొటోగ్రఫీ అంటే ప్రత్యేక ఆసక్తి అని.. ఫొటోగ్రఫీ పోటీ-ల్లో గెలుపొందిన ప్రతి చిత్రం స్ఫూర్తిదాయకం, సందేశాత్మకమని పేర్కొన్నారు. ప్రతి సందర్భంలోనూ ఓ ప్రత్యేక కోణం తారసపడుతుందని.. ఆ సందర్భాన్ని పదునైన ఆలోచనలతో పట్టు-కొని దృశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటు-ందన్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృష్టించిన సంచలనాన్ని వివరించారు. ఫొటోగ్రఫీ పోటీ-ల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచ వ్యాప్త ఫొటోగ్రాఫర్ల ఐక్యతను, వారి ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జరుపుకుంటు-న్న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం దోహదం చేస్తోందని సురేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లోనూ.. లోటుపాట్లు ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవుతున్నాయని.. ఈ క్రమంలో ఫొటో జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు. ఎంతో ఓపికతో నిబద్ధతతో ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు మనిషి మెదళ్లను కదిలిస్తాయని, అంతటి మహత్తర శక్తి చిత్రానికి ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్టు పీవీ కృష్ణారావు, సీనియర్ ఫొటో జర్నలిస్టులు సీహెచ్‌వీ మస్తాన్, సీహెచ్ నారాయణరావు, ఐ అండ్ పీఆర్ శాఖలో సీనియర్ ఫొటోగ్రాఫర్‌గా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీవీ ప్రసాద్‌లను సత్కరించారు.

# వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

**మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు**

**విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

**విశాఖపట్నం, ఆగస్టు 19() :** వాతావరణ పరిస్థితిపై విశాకతుపాను హెచ్చరిక కేంద్రం అధికారి కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లొద్దని హితవు చెప్పారు.వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లిన వారు చెట్ల కింద తలదాచుకోవద్దని సూచించారు. సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలన్నారు.

# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

**అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం**

**వైసీపీ దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం**

**హోంమంత్రి వంగలపూడి అనిత**




**అమరావతి, ఆగస్టు 19 :** సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు- చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చ రించారు. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపానేతల్లో మార్పు రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండి పడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటు-కా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసు కుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పు డు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హోం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టా మని.. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు.

# శ్రమజీవి నేస్తం 'పింగిళి'

**కార్మిక, కర్షకులే రమేశ్ బలం బలగం**

**ప్రజల మద్దతులో పాతికేండ్ల ప్రస్థానం**

**అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి**

**ప్రజాక్షేత్రంలో చక్కటి పేరు సంపాదించిన నేత**





**జమ్మికుంట, ఆగస్టు 19 () :** ప్రస్తుతండబ్బుమయమైన రాజకీయ వ్యవస్థలో సామాన్యకార్యకర్తగా ప్రారంభమైన ఆయన ప్రస్థానంపాతికేండ్ల మైలురాయికి చేరుకుని ముందుకుసాగుతోంది. ఈ రాజకీయ ప్రస్థానంలో ఆయననీతి, నిజాయితీ, ప్రజలు, ప్రజాసేవనే నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. అవినీతి ఎంగిలి అంటకుండా ప్రజాక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆ లీడర్ పింగిళి రమేశ్. రాజకీయాలకు అతీతంగా అందరి ఆదరణ పొందుతూ.. శ్రమ జీవి 'నేస్తం'గా ప్రజాజీవితంలో ఆయన చక్కటి ఆదరణ పొందారు. జమ్మికుంట మండలం విలాసాగర్ సర్పంచ్‌గా ప్రారంభమైన రమేశ్.. కరీంనగర్ డీసీసీబీ వైస్ చైర్మన్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. గ్రామ స్థాయి నేత నుంచి జిల్లా స్థాయి నాయకుడిగా ఎదిగిన బీసీ లీడర్ పింగిళి రమేశ్.. తను చేపట్టిన ప్రతి పదవిలో మార్క్ చూపించారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడిగా ప్రజల్లో చక్కటి గుర్తింపు పొందిన ఆయన..దివంగత నేత, మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి వచ్చారు. 2001, ఆగస్టు20న విలాసాగర్ గ్రామ సర్పంచ్‌గా ప్రజల మద్దతుతో ఎన్నికయ్యారు. అనంతరం రకరకాల పదవులు చేపడుతూ.. ముందుకు సాగిన రమేశ్.. ప్రజల ఆత్మ'బంధువు'గానే కాక అజాతశత్రువుగా పేరు గాంచారు. 2010 ఉప ఎన్నికల సమయంలో కేసీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.

### 'విలాసాగర్' ప్రజలకు రుణపడి ఉంటా

ఇన్నేళ్ల తన రాజకీయ ప్రస్థానంలో తనకు సహకరించిన విలాసాగర్ గ్రామ ప్రజలు, కార్మికులు, కర్షికులకు రుణపడి ఉంటానని పింగిళి రమేశ్ పేర్కొన్నారు. తాను భవిష్యత్తులో ఏ పదవిలో ఉన్నా విలాసాగర్‌వాసులకు సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వహించకుండా.. నిరంతరం అందుబాటులో ఉంటానని



వెల్లడించారు. కార్మికులు, కర్షకులే కాకుండా వ్యాపారస్తులు సైతం తనకు మద్దతు తెలుపుతూ.. సహకరించారని, తను ఈ స్థాయికి రావడంలో సహకరించి, తనను నిలబెట్టిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పింగిళి స్పష్టం చేశారు. నాప్కాబ్ ఇండియా చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి పనిచేయడం జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని రమేశ్ పేర్కొన్నారు.

### రమేశ్‌కు అన్ని వర్గాల ఆదరణ

కార్మిక, కర్షకులతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల్లో ఆదరణనూ పింగిళి రమేశ్ పొందారు. అందరినీ కలుపుకుని పోయే మనస్తత్వం కలిగిన ఆయన ప్రజాసేవలో .. ప్రతి రంగంలో తనదైన ముద్ర వేశారు. హమాలి కార్మిక సంఘం నాయకుడిగా, జమ్మికుంట ఏఎంసీ చైర్మన్‌గా, ప్రస్తుతం సహకర రంగంలో కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్‌గా నిత్యం ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తుండటం పింగిళి రమేశ్ నైజం అని చెప్పొచ్చు. ఆయన ప్రజాక్షేత్రంలో రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించా లని, ఆయన్ను పదవులు వరించి వస్తాయని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# కేంద్రం యూరియా రాజకీయం !

సంపాదకీయం

యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అనువరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రధమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపేస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండానే యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనపు అవసరమైనా యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవీ చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు విధించడం సరికాదు. గతేడాది పరిమితం కేటాయింపులు తగ్గించిందని ఏపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్డిఏ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్కు పంటల సరళిలో చోటు– చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ –టైం గవర్నెన్స్లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ క్రితీ ఆజాద్ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.


# స్కానింగ్ సెంటర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయండి

రాష్ట్ర వ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు,వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్ లు అమాయక ప్రజలను నిట్ట నిలువునా ముంచుతూ కొట్లాది రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తూ వున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రముల లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి గ్రామాలు పట్టణాలలో విష జ్వరాలు ప్రబలు తున్నాయి ప్రభుత్వ ప్రైవేట్ హాస్పిటళ్లు రోగులతో కిట కిట లాడుతూ వున్నాయి ఇదే అదనుగా నగరాలలో,పట్టణాలు,మండలాల లో ల్యాబ్స్ మరియు డయాగ్నస్టిక్స్ అవినీతి అడ్డు అదుపు లేకుండా పోతుంది వర్షా కాల సీజన్ లలో ప్రజలు ముఖ్యంగా జ్వరం మలేరియా,డెంగీ,టైఫాయిడ్,చికెన్ గున్యా తో తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ యం. డి డాక్టర్ లను ఆశ్రయించడం తో ప్రతీ వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్ని రకాల పరీక్షలు చేయాలని తమకు అనుకూలంగా వున్న ప్రైవేట్ ల్యాబులు,కి పంపుతూవున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఆటు డాక్టర్లకు తమ తమ ల్యాబు ల నుండి కమీషన్ పొందుతూ వున్నారు.పరీక్షలు లో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్న కనీసం అయిదు వందల నుండి రెండు వేల రూపాయల మందులు రాస్తూ అటు మెడికల్ షాపులలో ఆదాయాన్ని కూడా పొందుతూ వున్నారు.కోన్ని ల్యాబ్ లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్త కణాలు ప్లేట్ లెట్స్ సంఖ్య తక్కువగా ఉన్నట్లు మరికొన్ని పెద్ద ఆసుపత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికం గా వున్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తూ వున్నాయి.ఆయా ల్యాబ్ లలో వానిని చూసి నిర్ధారించే పాథాలజీ డాక్టర్లు,మరియు ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రామాణికం గా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ వున్నారనే ఆరోపణలు విన వస్తూ వున్నాయి. సర్కారు ఆదేశాలను తుంగలో తొక్కి వారు రోగుల్లో భయాన్ని. కల్గిస్తూ అక్రమంగా అందిన కాడికి దోచుకుంటూ వున్నారు.అవసరం లేకున్నా డాక్టర్లు స్కానింగ్ తప్పని సరని రోగులను కోరుతూ బలవంతం గా చేయిస్తూ వున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్,ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేశారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకుండా సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్యుల జేబు చిల్లు పడుతుంది. అయితే ఇది ఈ దోపిడీ పర్వం పై ప్రజల ఇబ్బందుల పై గతంలో అధికారులుస్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలనుసైతం తుంగలో తొక్కుతున్నారు.నియమ నిబంధనలనుసైతం పెడచెవినపెడుతూ స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్ లను నిర్వహిస్తున్నారు. రాష్ట్రం లోని ప్రముఖ స్కాన్ సెంటర్ లలో,ల్యాబ్ లలో అడ్డగోలు బిల్లులను తీసుకుంటూ ఆర్థిక దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీ బిల్లులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తూ వున్నాయి.. కోట్లాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం ఇటు ప్రజలను అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ లోపం తూతూ మంత్రంగా కనబడుతుంది. ఇక సంబంధిత అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో అలవాటుపడి ఎవరికీ ఏ మైతే తమకేంటి, తమజేబులు నిండితే చాలుఅన్నట్లుగా వ్యవహరిస్తుండడం అత్యంత దారుణమైన సిగ్గుచేటు చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు.తెలుగు రాష్ట్రాలలో అన్ని జిల్లాలలో,పట్టణ కేంద్రాలలో వున్న స్కానింగ్ సెంటర్స్,ప్రైవేట్ ల్యాబ్ లలో జరుగుతూ వున్న ఈ మోసాన్ని ప్రభుత్వము, సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారం కి అడ్డు కట్ట వేయాల్సిన భాధ్యత ఎందగానో వుంది.

**కామిడి సతీశ్ రెడ్డి 9848445134.**

# సమాచారం నుండి సంస్కృతి వరకు – రేడియో యాత్ర

రేడియో అనేది మానవ సమాజ చరిత్రలో ఒక విప్లవాత్మక మాధ్యమం. మాట, సంగీతం, వార్త, జ్ఞానం, సంస్కృతి – ఇవన్నీ కేవలం ఒక చిన్న పరికరం ద్వారా కోట్లాది ప్రజలకు చేరవేయగల శక్తి రేడియోకే ఉంది. టెలివిజన్, ఇంటర్నెట్, డిజిటల్ మీడియా విస్తరించినప్పటికీ, రేడియో ప్రత్యేక స్థానం కోల్పోలేదు. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 20న జాతీయ రేడియో దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు రేడియో ప్రయాణాన్ని, ప్రాధాన్యతను, భవిష్యత్తు అవసరాలను మనం గుర్తు చేసుకునే రోజు. రేడియో ఆవిష్కరణకు మూలం 19వ శతాబ్దంలో శాస్త్రీయ పరిశోధనలకే చెందుతుంది. 1895లో ఇటలీకి చెందిన గుల్గెల్మో మార్కోని విజయవంతంగా రేడియో తరంగాలను ప్రయోగించి ప్రపంచ వ్యాప్తంగా కొత్త యుగాన్ని తెరిపించాడు. ఆయనకే "రేడియో పితామహుడు" అనే బిరుదు లభించింది. మొదట సైనిక సమాచార మార్పిడికే ఉపయోగించిన ఈ సాంకేతికత క్రమంగా ప్రజా మాధ్యమంగా పరిణామం చెందింది. 1901లో అట్లాంటిక్ మహాసముద్రం దాటి రేడియో సంకేతాలు ప్రసారం కావడం చరిత్రలో ఒక అద్భుత ఘట్టం. భారతదేశంలో రేడియో ప్రయాణం 1923లో ప్రైవేట్గా బాంబేలో ప్రారంభమై, 1927లో బాంబే, కలకత్తాలలో రెగ్యులర్ ప్రసారాలు మొదలయ్యాయి. ఆ తరువాత 1936 జూన్ 8న అధికారికంగా "ఆల్ ఇండియా రేడియో" ఆవిర్భవించింది. 1957లో దీనికి "ఆకాశవాణి" అనే పేరు పెట్టబడింది. నేడు ఆకాశవాణి ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో నెట్వర్క్లలో ఒకటిగా 470కి పైగా కేంద్రాల ద్వారా 23 భాషల్లో, 146 మాండలికాల్లో ప్రతిరోజూ కోట్లాది శ్రోతలను చేరుకుంటోంది. సుమారు 99.20 శాతం భారత జనాభా రేడియో పరిధిలో



ఉందనేది గణాంకాలు చెబుతున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో రేడియో పాత్ర అపారమైనది. 1940లలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జర్మనీలో స్థాపించిన "ఆజాద్ హింద్ రేడియో" ద్వారా దేశభక్తి సందేశాలు ప్రసారం అయ్యాయి. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ వంటి నాయకుల ప్రసంగాలు రేడియో ద్వారా ప్రజలకు చేరడం ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణంలో కూడా రేడియో మార్గదర్శక శక్తిగా పనిచేసింది. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ ప్రచారాలు, విద్యా అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఏకతా స్ఫూర్తిని పెంచే సంగీత, నాటక, సాంస్కృతిక ప్రసారాలు ప్రజల జీవితాన్ని ప్రభావితం చేశాయి. గ్రామీణ భారత దేశానికి రేడియో ఒక అద్భుత సహాయకుడు. విద్యుత్ లేకున్నా బ్యాటరీల ద్వారా రేడియో వినవచ్చు. చదవలేని వారికి కూడా విని జ్ఞానం పొందే మార్గం ఇది. రైతులు పంటలపై సలహాలు, వాతావరణ సూచనలు, మార్కెట్ ధరల సమాచారం రేడియో ద్వారానే పొందేవారు. విపత్తు పరిస్థితుల్లోనూ రేడియోనే అత్యంత నమ్మదగిన సమాచార వనరుగా నిలుస్తుంది. 2004 సునామీ సమయంలో, 2018 కేరళ వరదల్లో రేడియోనే కోట్ల మందికి ప్రాణాధారంగా నిలిచింది. ఆధునిక కాలంలో రేడియో రూపు మార్చుకున్నప్పటికీ ప్రభావాన్ని కోల్పోలేదు. 1999 తర్వాత ఎఫ్.ఎమ్. రేడియో ప్రవేశించడంతో నగరాలలో యువతకు ఇది ప్రధాన వినోద మాధ్యమమైంది. నేడు మొబైల్ ఫోన్లలో, ఇంటర్నెట్ యాప్లలో, ఉపగ్రహ రేడియో రూపంలో రేడియో చేరువైంది. 2025 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 బిలియన్లకు పైగా ప్రజలు రేడియో వింటున్నారు. ఇది రేడియో శాశ్వతతకు సాక్ష్యం. జాతీయ రేడియో దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశ్యం కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడమే కాదు. రేడియో అనేది ఇంకా సజీవంగా, ప్రజల జీవితాల్లో కీలకంగా ఉందని తెలియజేయడమే. ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది – సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినా, రేడియో ఒక మానవీయమైన, సులభమైన, అందరికీ అందుబాటులో ఉన్న మాధ్యమమని. అందువల్ల ఆగస్టు 20న జరుపుకునే జాతీయ రేడియో దినోత్సవం రేడియో వారసత్వాన్ని స్మరించుకోవడమే కాక, డిజిటల్ భవిష్యత్తులో దాని పాత్రను మరింత బలంగా చర్చించే రోజు కూడా. గతాన్ని గౌరవిస్తూ, వర్తమానాన్ని ఆస్వాదిస్తూ, భవిష్యత్తును సాంకేతికంగా మరింత బలోపేతం చేస్తూ రేడియో నిరంతరం జ్ఞానం, వినోదం, అవగాహనను అందిస్తూ మానవ సమాజానికి మార్గదర్శకంగా కొనసాగుతూనే ఉంటుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్**
**ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

## సుస్థిరాభివృద్ధి సాధనలో
# సాంప్రదాయేతర ఇంధనాలు

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదినం రోజున భారత ప్రభుత్వ పునరుత్పాదక శక్తి మంత్రిత్వశాఖ 2004 నుంచి ప్రతి ఏట నిర్వహిస్తున్న "జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం" లేదా "నేషనల్ రెన్యువబుల్ ఎనర్జీ డే" పాటించడం జరుగుతున్నది. పునరుత్పాదక లేదా తరగని శక్తి వనరులను విరివిగా వాడుకోవడం, అవగాహన కలిపించడం, ప్రయోజనాలను వివరించడం, తరిగే శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించడం, పునరుత్పాదక శక్తిని సులభంగా ఉత్పత్తి చేయడం, పునరుత్పాదక శక్తి అభివృద్ధికి తగిన సాంకేతిక పరిజ్ఞానాలను మెరుగుపరచడం లాంటి అంశాలను సామాన్య జనాలకు వివరించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం సందర్భంగా పోటీతత్వంతో తరగని ఇంధనాలను ఉత్పత్తి చేయడం, సమిష్టిగా శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతకు కృషి చేయడానికి నేటి ప్రభుత్వమా కాకుండా పౌర సమాజం కూడా నిరంతర కృషిని కొనసాగించాలి.

**పునరుత్పాదక తరగని సుస్థిర ఇంధనాలు:** సహజ వనరుల నుండి ఎంత కాలం వాడినా, ఎంత పరిమాణం ఉత్పత్తి చేసిన తరగని ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి చేసే శక్తిని 'పునరుత్పాదక లేదా తరగని శక్తి' అని అంటాం. సూర్యరశ్మి (సౌర శక్తి), గాలి (పవన శక్తి), సముద్రం (అలల శక్తి), నదులు లేదా జలాశయాలు (జల విద్యుత్తు శక్తి), నీటి బుగ్గలు (భూ ఉష్ణ శక్తి), బయో మాస్ (జీవ ఇంధనాలు) వంటి సహజ తరగని శక్తి వనరుల నుంచి ఉత్పన్నం చేస్తున్న శక్తిని "పునరుత్పాదక లేదా తరగని శక్తి లేదా సాంప్రదాయేతర శక్తి" అని అర్థం చేయుకోవాలి. అనాదిగా మనం వాడుతున్న సాంప్రదాయ వనరులైన బొగ్గు, డిజిల్, పెట్రోల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటి వనరులను శిలాజ ఇంధనాలు లేదా సాంప్రదాయ తరిగే ఇంధనాలుగా పిలుస్తున్నాం. ఇవి ప్రకృతిలో పరిమితంగా ఉంటాయి. వీటిని వాడిన కొద్దీ క్రమంగా తగ్గుతాయి. కొంత కాలం తర్వాత ఈ వనరులు పూర్తిగా అయిపోవచ్చు. ఇలాంటి భూమి నుంచి లభించే శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు విడుదల అవడం వల్ల భూతాపంతో పాటు పర్యావరణ కాలుష్య సమస్య కూడా ఉత్పన్నం అవుతున్నది.

**పునరుత్పాదక విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో 3వ స్థానంలో భారత్:** పునరుత్పాదక శక్తి వినియోగం ఫలితంగా వాతావరణ కాలుష్యం తగ్గడం, కార్బన్ ఉద్గాలు తగ్గడంతో భూతాపం అదుపులో ఉండడం, నిరంతరం అందుబాటు ఉంటూ సుస్థిరాభివృద్ధికి దోహదపడడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. నేటి వరకు భారత దేశంలో ఉత్పత్తి అవుతున్న 452 గిగా వాట్ల విద్యుచ్ఛక్తిలో దాదాపు 46 శాతం (191 గిగా వాట్లు) పునరుత్పాదక శక్తి వినియోగపడుతున్నది. నేడు దేశవ్యాప్తంగా 203 గిగా వాట్ల విద్యుత్తు తరగని ఇంధన వనరుల నుంచి ఉత్పత్తి అవుతుండగా, 2030 నాటికి 500 గిగా వాట్ల సామర్థ్యానికి పెంచాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నది. ప్రపంచ దేశాల్లో అధికంగా పునరుత్పాదక శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశాల జాబితాలో (అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత) భారత్కు 4వ స్థానం లభించడం హర్షదాయకం. పునరుత్పాదక శక్తి వనరుల్లో సౌర శక్తి, పవన శక్తి అగ్ర భాగాన ఉన్నాయని గమనించాలి. నేడు భారత్లో ఇంటింటా సౌర శక్తి వినియోగం పెరుగుతోంది. పునరుత్పీదక శక్తి వనరుల పట్ల అవగాహన పెరుగుతోంది. మనం కూడా మన ఇండ్లలో సోలార్ ఎనర్జీ యూనిట్లను ఏర్పాటు చేసికుందాం. ఆర్థికంగా లాభపడుతూ పర్యావరణ కాలుష్యాలను తగ్గిద్దాం. సోలార్ యూనిట్ల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం భారీగా సబ్సీడీని ఇస్తూ ప్రోత్సహించడం సంతోషదాయకం.

**- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**



# దోమల పట్ల అప్రమత్తం అవసరం

దోమల కట్టడికి ఏటా ఓ రోజున ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్న విషయం చాలా మందికి తెలియదు. అదే ఆగస్టు 20వ తేదీ. బ్రిటీష్ శాస్త్రవేత్త, వైద్యులు, కీర్తిశేషులు రోనాల్డ్ రాస్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రపంచ దోమల దినోత్సవాన్ని ప్రతి ఏటా జరుపు కుంటున్నారు. దోమల వల్ల ఏమేమి రోగాలొస్తాయో అందరికీ తెలిసిందే. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి రోగాలు రాకుండా ఏమేమీ జాగ్రత్తలు తీసుకోవాలో.. రాస్ అనే శాస్త్రవేత్త దోమల గురించి ఏమి కనుగోన్నారో తెలుసుకోవడం అత్యవసం, అనివార్యం. బ్రిటీష్ ఇండియా శాస్త్రవేత్త సికింద్రాబాద్ లో నివాసముండే రోజుల్లో సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20వ తేదీన మలేరియా పరాన్నజీవి ప్లాస్మోడియం పరాన్నజీవి ఉనికిని, అనాఫిలస్ అనే ఆడదోమ లాలజల గ్రంధుల్లో గుర్తించాడు. ప్లాస్మోడియం జీవిత చక్రాన్ని సైతం విపులంగా వివరించాడు. దీంతో ఆ గొప్ప శాస్త్రవేత్త ఆవిష్కరణకు గుర్తుగా దోమలకు ఒక గుర్తింపు వచ్చింది. ఈయన ఆవిష్కరణకు ముందు ప్రజల్లో వేరే భావన ఉండేది. అంతకు ముందు దీనిని మాల్ అని పిలిచేవారు. మాల్ అంటే చెడు అని అర్థం. చెడు ఏరియా వలన కలిగే వ్యాధి అని అందుకనే అలా పిలిచేవారు. రోనాల్డ్ రాస్ మహానుభావుడి చేసిన కృషి వల్లనే మలేరియాతో పాటు దోమల వల్లే వచ్చే ఇతర వ్యాధులకు నివారణ మార్గాలు సులభ మయ్యాయి. ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, విరేచనాలు, నీరసంగా ఉండటం, చలిజ్వరం, తలనొప్పి, ఆయాసం వంటి తొలిదశలో వచ్చే లక్షణాలు. దోమ కాటుకు గురైన ఏడు నుండి 18 రోజుల మధ్యలో మనకు మలేరియా లక్షణాలు కనిపిస్తాయి. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే మనం మెరుగైన చికిత్సను అందించవచ్చు. దోమ సాధారణంగా ఎక్కడపడితే అక్కడ కనిపించే కీటకం. అది మనుషుల రక్తం తాగి బతుకుతుంది. అయితే అలా అది రక్తం పీల్చేప్పుడు మన శరీరంలోకి కొన్ని క్రిములను కూడా విడుదల చేస్తుంది. ఆ క్రిముల వల్ల ఎన్నో వ్యాధులు వస్తాయి. మలేరియా, మెదడువాపు వ్యాధి, ఫైలేరియా (బోదవ్యాధి), డెంగ్యూ జ్వరం, చికెన్ గునియా, కాలా జ్వరము – నల్ల మచ్చలు జ్వరంలో కనపడే లక్షణాలు, లింఫాటిక్ ఫైలేరియల్ తదితర వ్యాధులు దోమల ద్వారా సంక్రమిస్తాయి. జాతీయ మలేరియా కార్యక్రమం ద్వారా అన్ని జిల్లాలలో జిల్లా మలేరియా కార్యాలయాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఉప కేంద్రాలలో సిబ్బంది నియమింప బడి ఉన్నారు. ఇందులో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రోజుకు 24 గంటలు పని చేయునట్లుగా ఏర్పాటు చేయబడింది. ఎవరైనా ఎలాంటి జ్వరంతోనైనా బాధపడుతుంటే ఎలాంటి మందులు తీసుకోక ముందు పైన ఉదహరించిన కేంద్రాలకు వెళ్ళి వ్యాధి నిర్ధారణ కొరకు రక్త పరీక్ష చేయించు కోవాలి. వ్యాధి నిర్ధారణలో వచ్చిన జ్వరం మలేరియా మూలంగా అని తేలితే, మలేరియా సిబ్బంది చికిత్స ప్రారంభిస్తారు. మలేరియా క్రిములున్న దోమ ఆరోగ్యవంతున్ని కుట్టినాక 10 నుండి 14 రోజుల వ్యవధిలో వ్యాధి లక్షణాలు బయటకు వస్తాయి. జ్వరం వచ్చినప్పుడు రక్త పరీక్ష చేయించాలి. మలేరియా అని నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవాలి. రక్త పరీక్ష చేసే సదుపాయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లభిస్తుంది. దోమల ద్వారా ఈ జ్వరం వ్యాపిస్తుంది. కావున దోమలు పుట్టి పెరిగే స్థావరాలను అరికట్టాలి. నీరు నిలకడ ప్రదేశాలను పూడ్చి వేయాలి. ఇంటి పరిసరాలలో గుంతలు గోతులు లేకుండా జాగ్రత్త పడాలి. ఇంటి బయట పడుకునే వారికి దోమ తెర, వంటి నిండా బట్ట ఉంచుకోమని తెలియ చేయడం ముఖ్యం. వేపనూనె ఒంటికి రాసుకుంటే దోమ కుట్టదు. చిన్న చిన్న చెరువులు, గుంటలలో గంబూసియా లేక గప్పి చేపలు వదలడం చేపట్టాలి. ఇంటిపై కప్పులో వున్న ట్యాంకులు (ఓవర్ హెడ్ ట్యాంకులు), నీటి కూలర్స్ మొదలగు నీటి తొట్లలో దోమలు పెరగకుండా చూసుకోవాలి. జూన్ – మలేరియా మాసం. ఈ నెలలో స్ప్రే జరిగిందా లేదా చూసుకోవాలి. గ్రామ పంచాయితీలో యాంటీ లార్వలం (దోమ పిల్లలను చంపుట) జరిగిందా లేదా చూసుకోవాలి. చలిజ్వరం కేసులున్నప్పుడు మలేరియా సిబ్బంది వచ్చి రక్తపరీక్ష చేయించడంలో సమన్వయం ఏర్పరచు కోవాలి.

**రామకిష్టయ్య సంగనభట్ల, 9440595494**

# రాజయ్య చిత్రాలు... సజీవ రూపాలు

కాపు రాజయ్య. ఈ పేరు తెలియని తెలుగు వారు ఉండ రంటే అతిశయోక్తి కాదేమో. కాపు రాజయ్య (ఏప్రిల్ 7, 1925 – ఆగష్టు 20, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు. గ్రామీణ నేపథ్యం గల చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. ఈయన చిత్రపటాలు ప్రపంచం లోని పలు దేశాలలో ప్రదర్శింప బడడం తెలుగు వారికి గర్వకారణం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఊరూరా వీధి వీధిన, వాడవాడలా ప్రదర్శితాలై, ఉద్యమ కారుల తో మమేకమైన తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక రూపాలు అయిన బోనాలు, బతుకమ్మలు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగి పాలనా పగ్గాలు తెరాస చేపట్టాక, అధికారిక పండుగలుగా ప్రకటింప బడటం అందరికి తెలిసిందే. అయితే రాజయ్య ఆయా సాంస్కృతిక వారసత్వ ప్రతీకలను కళా రూపాలుగా దశాబ్దాల క్రితమే కాన్వాసుపై చిత్రీకరించి గ్రామీణ సంస్కృతి ప్రాధాన్యత చాటి చెప్పారు. దైవదత్తమైన ఆయన కుంచెతో ఏ గీత గీసినా, ఆ కుంచె వాటికి ప్రాణం పోసేది. అందుకే ఆయన చిత్రాలు జీవం పోసుకుని కళ్లముందు సజీవంగా కదలాడు తున్నట్లు కనిపిస్తాయి. గ్రామీణ జీవితాలను నిశితంగా పరిశీలించి, సృజనాత్మకత ఉట్టి పడేలా ఆయన వేసిన చిత్రాలు సహజత్వానికి ప్రతిబింబాలు. నిజానికి ఆ చిత్రాలు సామాన్యమైన జనజీవనం తో ముడివడి ఉన్నవే. చీరలపై కనిపించే కోలాటం వంటి బొమ్మలు, కూడా వసంత కేళి, రాధాకృష్ణుల చిత్రం, 'పొలం పనులు' సోది చెప్పే మహిళ, పాలమ్మో పాలు అంటూ వీధుల్లోకి వెళ్ళే గొల్లభామల చిత్రాలు, వడ్డెర మహిళ, ఎల్లమ్మ జోగి ఒక్కొక్కటి రాజయ్య మునివేళ్లతో అలవోకగా చిత్రీకరించిన ఒక కళా ఖండమే. తెలంగాణ పల్లె సీమలకు సంబంధించి జానపదుల జీవితాలతో పెనవేసుకున్న సహజ దృశ్యాలను చిత్రించిన కళాకారులు మరొకరు లేరనేది నూటికి నూరుపాళ్లు నిజం. కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్ధిపేటలో 1925 ఏప్రిల్ 7వ తేదీన జన్మించారు. హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రకళలో డిప్లమా పొందారు. డ్రాయింగ్లో మద్రాసు ప్రభుత్వ డిప్లమా కూడా పొందారు.1963 లో తాను స్థాపించిన లలితకళా సమితి / అకాడమీ ద్వారా ఆయన చెకోస్లోవికియా, హంగేరి, రుమేనియా, బల్గేరియా దేశాల్లో ప్రదర్శనలు పెట్టారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన కళారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. చిన్న వయస్సు లోనే తండ్రి మరణించడంతో ఆయన తీవ్రమైన ఇబ్బందుల పాలయ్యారు. కాపు రాజయ్య కుటుంబాన్ని తండ్రి మిత్రుడు మార్క చంద్రయ్య ఆదుకున్నారు. చిత్రకళలో కాపు



రాజయ్యకు కుబేరుడు అనే ఉపాధ్యాయుని ప్రోత్సహించారు. ఉన్నత పాఠశాల లో చదువు తున్నపుడు ఆయన మొదటి చిత్ర ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా ఆయన తన కుంచెతో చిత్రాలకు ప్రాణ ప్రతిష్ట చేశారు. తెలుగు చిత్ర కళకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్ట గలిగారు. రాజయ్య తొలి చిత్రాలు సంప్రదాయబద్దమైన, కాలపరీక్షకు నిలిచిన ప్రాచ్య విధానంలో, అంటే వాష్ పద్ధతిలో చిత్రాలు వేశారు. ఆ తర్వాత నకాషీ చిత్రకారుల అద్భుతమైన టెక్నిక్ ఆయను ముగ్ధుడ్ని చేసింది. దాంతో టెంపరా రంగుల వాడకాన్ని ప్రారంభించారు. నకాషీ చిత్రకారులంటే ఆయనకు ఎనలేని అభిమానం. ఇరవై ఏళ్ల పాటు 1950 నుంచి 1970 వరకు ఆయన టెంపరా చిత్రాలు వేశారు. రాజయ్యను 50కి పైగా అవార్డులు వరించాయి. రాష్ట్రప్రభుత్వం ఆయనను 1966లో రజత పత్రంతో, 1969లో తామ్ర పత్రంతో సత్కరించింది. 1975లో ఆయనకు చిత్ర కళాప్రపూర్ణ సత్కారం లభించింది. సీనియర్ ఫెలోషిప్ (1988 లో భారతదేశ ప్రభుత్వం చే), 1992లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి చిత్రలేఖనంలో విశిష్ట పురస్కారం లభించింది. రాజయ్య 1993లో కళా ప్రవీణ, 1997లో కళా విభూషణ్, 2000లో హంస, 2007లో లలిత కళారత్న అవార్డు అందుకున్నారు. విదేశాల్లో సైతం ఆయన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి. రాజయ్య చిత్రాలు పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్, సాలార్జంగ్ మ్యూజియం, ఆంధ్రప్రదేశ్ లలితా కళా అకాడమీల్లో ప్రదర్శనకు ఉంచారు. గ్రామీణ పేదల జీవన వైవిధ్య భరితమైన అశేష అజరామర చిత్రాలకు ప్రాణం పోసి, తెలుగు వారి ప్రాచీన కళా రూపాల ను దిగంతాలకు పరిచయం చేసి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన కాపు రాజయ్య 20 ఆగష్టు 2012 ఆగస్టు 20న 87వ ఏట తనువు చాలించి శాశ్వత చిత్తరువుగా జన హృదయాలలో నిలిచి పోయారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# మధుర గాత్రానికి ప్రతిరూపం వి. రామకృష్ణ

తెలుగు సినీ సంగీతానికి ఒక నిత్య పుష్పంగా వికసించిన గాయకుడు విస్సంరాజు రామకృష్ణ దాసు, తెలుగు ప్రేక్షకులకు "వి. రామకృష్ణ"గా సుపరిచితుడు. మధురమైన స్వరానికి, సున్నితమైన భావాలకు నూరిత గాత్రానికి ఆయన మారు పేరయ్యారు. మూడు దశాబ్దాలకు పైగా శ్రోతలను తీయటి పాటలతో అలరించి, వేలాది గాన మణులను తెలుగు సంగీత ఖజానాకు అందించారు. ఆయన గాత్రం చల్లని వానలో తడిచిన తొలి చినుకుల లా ఉండేది. ప్రతి పాటా ఓ ఆత్మీయ అనుభూతి, ఒక స్వర యాత్ర. 1947 ఆగస్టు 20న విజయ నగరం జిల్లాలో జన్మించిన రామకృష్ణ చిన్నతనం నుంచే సంగీతంపై అపారమైన మక్కువను పెంచుకున్నారు. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకొని, ఆ శిక్షణను అనుభూతిగా మార్చిన అరుదైన గాయకుల్లో ఆయన ఒకరు. సంగీతాన్ని ఆత్మగా భావించిన ఆయన, కేవలం కళా ప్రదర్శనకే కాకుండా, భావ ప్రకటనకు సాధనంగా గానం చేశారు. 1960ల చివరలో సినీ రంగ ప్రవేశం చేసి, తక్కువ కాలంలోనే తన మృదువైన గాత్రంతో సంగీత దర్శకుల మన్ననలు పొందారు. కె.వి.మహదేవన్, రాజన్ నాగేంద్ర, చక్రవర్తి, కోటి వంటి దిగ్గజాలచే అవకాశం పొందిన రామకృష్ణ, అనేక హిట్ చిత్రాల్లో పాడి తెలుగు పాటల పటాన్ని ఆహ్లాద భరితంగా మలచారు. రామకృష్ణ గానం సౌందర్యాన్ని మాత్రమే కాదు, సాహిత్యపు సారాన్ని కూడా ప్రతిబింబించేది. ఆయన పాడిన "చూపులేచి చినుకై తగిలే వేళ" అనే పాటలో ప్రేమలోని సంశయాలను, అమాయకపు ఆకర్షణను ఎంతో మృదువుగా మలిచారు. "ఓ ఊర్వశి కావ్యమూర్తి" అనే పాటలో శృంగార రసానికి కవిత్వపు వర్ణనను గాత్రంలో ప్రతిబింబిస్తూ, శ్రోతలను మైమర పించారు. "కలలే పలుకుతుంటే" అనే పాటలో కలలలోనూ ఊహలలోనూ మాట్లాడే అనురాగాన్ని ఆయన గొంతు స్పష్టంగా పలికించింది. "ఈ కాలమే ఈ పాత నవల" పాటలో కాలప్రవాహాన్ని, భావ వికాసాన్ని, జీవిత పరిమళాన్ని గాన రూపంలో ఆవిష్కరించారు. "నిన్ను చూసాక నాకేమైనా అయ్యింది" అనే పాటలో ప్రేమ అనేది ఎప్పుడూ ఊహలకే పరిమిత మవుతుందో అనే మనోభావాన్ని, ఎంతో అంతర్ముఖతతో వెలికి తీశారు. ఘంటసాల ప్రభావం ఉన్నా, ఆ ప్రభావాన్ని అధిగమించి, తనదైన గానశైలితో రామకృష్ణ వినూత్న ప్రతిభను చూపించారు. ఆయన గొంతులో ఉన్న మృదుత్వం, మధ్య శ్రుతిలోని మెలకువ, తక్కువ గమకాలతో ఎక్కువ భావాన్ని పలికించే శక్తి ఆయన గానానికి ప్రత్యేకతను కలిగించింది.



# పిల్లలకు వృద్ధులకు డెంగ్యూ ప్రమాదం

## ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..!

వర్షాకాలం చల్లటి వాతావరణం మనకు ఆనందాన్ని ఇస్తుంది. కానీ వర్షంతో పాటు కొన్ని ప్రమాదకరమైన రోగాలు కూడా వస్తాయి. ముఖ్యంగా నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు బాగా పెరుగుతాయి.వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. ముఖ్యంగా డెంగ్యూ జ్వరం ఇప్పుడు చాలా మందిని ఇబ్బంది పెడుతోంది. అందుకే దీని లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తప్పనిసరిగా తెలుసుకోవాలి.

డెంగ్యూ జ్వరం అంటే ఏంటి..?

డెంగ్యూ అనేది %ూవసవం ఖవస్త్రఎజ్ాఅ% అనే దోమ కాటు వల్ల వచ్చే వైరల్ ఫీవర్. ఇది ఒక మనిషి నుంచి ఇంకో మనిషికి నేరుగా వ్యాపించదు. కేవలం దోమ కాటు ద్వారా మాత్రమే వస్తుంది. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే చోట దోమలు ఎక్కువ కాబట్టి డెంగ్యూ వ్యాప్తికి ఇది ప్రధాన కారణం.

డెంగ్యూ ప్రధాన లక్షణాలు

డెంగ్యూ లక్షణాలు సాధారణ జ్వరాల లాగే ఉంటాయి. కానీ కొన్ని ప్రత్యేకమైన లక్షణాలను బట్టి దాన్ని గుర్తించవచ్చు

హై ఫీవర్.. ఉన్నట్టుండి జ్వరం వస్తుంది. ఇది 2 నుంచి 7 రోజులు ఉంటుంది.

తీవ్రమైన తలనొప్పి.. ముఖ్యంగా కళ్ల వెనుక భాగంలో విపరీతమైన నొప్పి ఉంటుంది.

**బాడీ పెయిన్స్..** కీళ్లు, కండరాల నొప్పి చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే డెంగ్యూని బ్రేక్ బోన్ ఫీవర్ అని కూడా అంటారు.

వాంతులు.. తల తిరగడం, వాంతులు అవుతాయి. వీటి వల్ల డీహైడ్రేషన్ రావచ్చు.

**శరీర బలహీనత..** బాడీ వీక్ నెస్, అలసట ఉంటుంది. కొన్ని సార్లు చర్మంపై ఎర్రని దద్దుర్లు కూడా వస్తాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే సొంతంగా మందులు వాడటం చాలా ప్రమాదకరం. వెంటనే డాక్టర్ ను కలిసి బ్లడ్ టెస్ట్ చేయించుకోవడం తప్పనిసరి. అలాగే ఈ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూను నివారించవచ్చు.

ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోండి. పాత టైర్లు, కుండీలు, బకెట్లు, కూలర్ లలో నీరు లేకుండా చూసుకోవాలి.

రాత్రి పడుకునేటప్పుడు మోస్కిటో నెట్ వాడటం, దోమల రిపెల్లెంట్లు ఉపయోగించడం మంచిది.

ఈ కాలంలో ఇమ్యూనిటీ పెంచుకునే ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ ఉండే ఆహారం తినాలి. మరిగించిన నీళ్లు, హెర్బల్ కషాయాలు, పండ్ల రసాలు తాగాలి. ఇవి డీహైడ్రేషన్‌ను నివారిస్తాయి.

పిల్లలు, వృద్ధులు, షుగర్, బీపీ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

**డెంగ్యూ గురించి అపోహలు**

చాలా మంది డెంగ్యూ ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని అనుకుంటారు. అది తప్పు. ఇది కేవలం దోమ కాటు ద్వారానే వస్తుంది. అలాగే యాంటీబయోటిక్స్‌తో డెంగ్యూ నయమవుతుందని భావించడం కూడా పొరపాటే. డెంగ్యూకు ప్రత్యేక యాంటీబయోటిక్ ట్రీట్‌మెంట్ ఉండదు. డాక్టర్ సలహా ప్రకారం విశ్రాంతి తీసుకుని సరైన చికిత్స చేయించుకుంటేనే ఉపశమనం లభిస్తుంది.వర్షాకాలం ఎంత అందంగా ఉన్నా.. మనం అప్రమత్తంగా ఉండాలి. లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ ని కలవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూ నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

## వావ్.. వెనక్కి నడిస్తే ఇన్ని లాభాలా..? తెలిస్తే అవాక్కే..




ఆరోగ్యంగా ఉండటానికి రోజూ నడవడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. కానీ నేటి కాలంలో ప్రజలు ఫిట్‌గా ఉండటానికి అనేక పద్ధతులను అవలంబిస్తున్నారు.కొందరు రోజుకు 10 వేల అడుగులు నడవాలని, వేగంగా నడవడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని అంటున్నారు. అదే సమయంలో వెనుకకు నడవడం అనే ఇప్పుడిప్పుడే ట్రెండ్‌గా మారుతోంది.సాధారణ నడక లాగానే రివర్స్ వాకింగ్ కూడా మనకు అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. వెనుకకు నడవడం కాళ్ళ కండరాలలో బలాన్ని పెంచుతుంది. వెనుకకు నడవడం వల్ల సమతుల్యత, శరీరంపై నియంత్రణ పెరుగుతుంది. ఇది పడిపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కేలరీలను బర్న్ చేస్తుంది. బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది. దీంతో పాటు వెనుకకు నడవడం ఎముకలు, కండరాలను బలపరుస్తుంది. శక్తి స్థాయి, జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది.శారీరక ప్రయోజనాలతో పాటు రివర్స్ వాకింగ్ మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వెనుకకు నడిచేటప్పుడు మెదడు నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తుంది. ఇది ఆలోచనా నైపుణ్యాలను పెంచుతుంది. అంతేకాకుండా ఇది ఇంద్రియాలను మరింత చురుకుగా ఉంచుతుంది. దృష్టిని మెరుగుపరుస్తుంది. నిపుణుల ప్రకారం.. వెనుకకు నడవడం మానసిక స్థితిని మెరుగుపరచడంతో పాటు మంచి నిద్రకు కూడా సహాయపడుతుంది.

**ఎలా ప్రారంభించాలి?**

ముందుగా అడ్డంకులు లేని సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోండి. పార్క్, ట్రాక్ లేదా ఇంట్లో పెద్ద హాలు దీనికి అనువుగా ఉంటాయి. మీరు మొదటిసారి ప్రయత్నిస్తుంటే, మీతో పాటు ఎవరైనా ఉంటే మంచిది. ఇది పడిపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెనుకకు నడిచేటప్పుడు పరధ్యానం వల్ల గాయాలయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి పూర్తిగా ఏకాగ్రతతో ఉండటం ముఖ్యం. సాధారణ నడకకు ఇది ఒక మంచి ప్రత్యామ్నాయం కానప్పటికీ, వ్యాయామ ప్రణాళికలో దీన్ని చేర్చుకోవడం వల్ల అనేక అదనపు ప్రయోజనాలను పొందవచ్చు. అయితే, ఏదైనా కొత్త వ్యాయామం ప్రారంభించే ముందు ఆరోగ్య నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది.

## కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నారా..?



మన శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే అది గుండె సమస్యలు, స్ట్రోక్ లాంటి ప్రమాదకరమైన జబ్బులకు కారణమవుతుంది. దీన్ని తగ్గించుకో వడానికి మన జీవనశైలిలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేసుకోవడం చాలా అవసరం.ఆ మార్పులు ఏంటో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం.

**ఆహారంలో మార్పులు**

ప్రాసెస్ చేసిన ఆహారాలు వద్దు.. ప్యాకేజ్ చేసిన ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఎక్కువ నూనెలో వేయించిన పదార్థాలు, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉండే ఫుడ్స్ మానుకోండి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను బాగా పెంచుతాయి.

రెడ్ మీట్ తగ్గించండి.. గొర్రె మాంసం, పంది మాంసం వంటి ఎర్ర మాంసంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని వీలైనంత వరకు తినడం తగ్గించండి.

స్వీట్లు, చక్కెర పానీయాలు దూరం పెట్టండి.. ఎక్కువ చక్కెరలు, నూనెలు ఉన్న స్వీట్లు, కేకులు, కూల్ డ్రింక్స్ లాంటివి రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. వీటిని తగ్గించడం మంచిది.

మంచి ఫైబర్, కొవ్వులు ఉన్న ఆహారం.. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, ఒలివ్ ఆయిల్ లాంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలు చేర్చండి. ఇవి మంచి కొలెస్ట్రాల్ పెంచి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**జీవనశైలిలో మార్పులు**

రోజు వ్యాయామం చేయండి.. రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ లేదా యోగా లాంటి వ్యాయామాలు చేయడం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. వ్యాయామం గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

బరువును అదుపులో ఉంచుకోండి.. అధిక బరువు కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి ఒక కారణం. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం సరైన ఆహారం, వ్యాయామం తప్పనిసరి.

**పొగతాగడం, మద్యం మానేయండి..**

సిగరెట్లు తాగడం, మద్యం సేవించడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగు తాయి. గుండె ఆరోగ్యం దెబ్బతిం టుంది. కాబట్టి వీటిని పూర్తిగా మానుకోవడం మంచిది.

ఒత్తిడిని తగ్గించుకోండి.. మానసిక ఒత్తిడి కూడా కొలెస్ట్రాల్‌ను పెంచు తుంది. మెడిటేషన్, యోగా, ప్రశాంతంగా ఉండటం లాంటి పద్ధతులు పాటించి ఒత్తిడిని తగ్గించుకోవాలి.

ఈ చిట్కాలు పాటించడం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకొని గుండె సమస్యల నుంచి మనల్ని మ నం కాపాడుకోవచ్చు. ఏదైనా అను మానం ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## యూరిక్ యాసిడ్ ఎక్కువైతే గుండెపోటు వస్తుందా..?

శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా దీని వల్ల రక్తపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇది మన కీళ్ళలో చేరి గౌట్, మూత్రపిండాల్లో రాళ్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఈ ప్రమాదాల గురించి.. అలాగే యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కనిపించే లక్షణాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

**యూరిక్ యాసిడ్ పెరిగితే ఏం జరుగుతుంది..?**

యూరిక్ యాసిడ్ అనేది శరీరం ప్యూరిన్ లను విచ్ఛిన్నం చేసినప్పుడు ఏర్పడే ఒక వ్యర్థ పదార్థం. సాధారణంగా ఇది మూత్రం ద్వారా శరీరం నుండి బయటకు పోతుంది. కానీ దీని ఉత్పత్తి పెరిగినప్పుడు లేదా శరీరం దాన్ని సరిగ్గా బయటకు పంపలేనప్పుడు అది రక్తంలో పేరుకుపోతుంది.

**కీళ్లలో నొప్పి..** రక్తంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు అది సూదులలాంటి చిన్న స్ఫటికాలుగా మారి కీళ్లలో పేరుకుపోతుంది. దీని వల్ల తీవ్రమైన నొప్పి, వాపు వస్తుంది. ఈ పరిస్థితిని గౌట్ అంటారు. ముఖ్యంగా కాలి బొటన వేలులో నొప్పి, వాపు ఎక్కువగా కనిపిస్తాయి. కాలక్రమేణా ఈ స్ఫటికాలు కీళ్లను శాశ్వతంగా దెబ్బతీస్తాయి.

CrimeNews ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

### ఎయిర్‌టెల్, జియోకు

## బీఎస్ఎన్ఎల్ ఝలక్..

### -అతితక్కువ ధరతో అదిరిపోయే ప్లాన్.. 336 రోజుల పాటు



బీఎస్ఎన్ఎల్.. కొత్త కొత్త ప్లాన్స్‌తో కస్టమర్లను ఆకట్టుకునే పనిలో పడింది. ఓ వైపు ఎయిర్‌టెల్, జియో ధరల పెంపుతో చాలా మంది బీఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారు.ఇప్పటికే బ్రాడ్ బ్యాండ్ వినియోగదారులకు ఒక నెల పాటు నెట్ ఫ్రీ స్కీమ్ తీసుకరావడంతో పాటు ఫ్రీడమ్ ఆఫర్ పేరుతో రూపాయికే మొబైల్ రీఛార్జ్ ఆఫర్ తీసుకొచ్చింది. ఈ క్రమంలో మరో సరికొత్త ఆఫర్‌ను తెచ్చింది బీఎస్ఎన్ఎల్. ప్రతి నెల రీఛార్జ్ కాకుండా ఏడాది పాటు ఒకేసారి తక్కువ ధరలో రీఛార్జ్ కావాలనుకునేవారికి ఇది బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. బీఎస్ఎన్ఎల్ 336 రోజుల చెల్లుబాటుతో చౌకైన రీఛార్జ్ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. నెట్ తక్కువగా వినియోగించే వారికి ఈ అద్భుతమైన ప్లాన్ కరెక్ట్‌గా సరిపోతుంది. ఈ ప్లాన్ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

బీఎస్ఎన్ఎల్ 1499 ప్లాన్ వివరాలు

రూ. 1499 రీఛార్జ్ ప్లాన్‌తో కంపెనీ 24జీబీ హై స్పీడ్ డేటా ప్రయోజనాన్ని అందిస్తోంది. డేటాతో పాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్ ప్రయోజనాన్ని అందిస్తుంది. డేటా పూర్తిగా అయిపోయాక నెట్ స్పీడ్ 40%కి తగ్గుతుంది. అయితే ఈ ప్లాన్‌లో ఎటువంటి ఓటీటీ సహా ఇతర ప్రయోజనాలు ఉండవు.

ప్లాన్ ఎందుకు ప్రత్యేకమైనది?

ఈ ప్లాన్ ముఖ్యంగా ఆఫీసులో ఇంట్లో వై-ఫై ఎక్కువగా ఉపయోగించే వారికి, మొబైల్ డేటా అవసరం తక్కువగా ఉన్న వారికి ఇది బెస్ట్ ఆప్షన్. నెలకు కేవలం రూ.130 కంటే తక్కువ ఖర్చుతో మీరు నిరంతర కాలింగ్, మెసేజింగ్ సేవలను పొందవచ్చు.

జియో, ఎయిర్‌టెల్ సంగతేంటి?

ప్రస్తుతం రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వద్ద స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల కోసం 336 రోజుల చెల్లుబాటుతో కూడిన ఇంత తక్కువ ధర ప్లాన్ అందుబాటులో లేదు. జియో కేవలం తన జియోఫోన్ వినియోగదారులకు మాత్రమే ఇలాంటి ప్లాన్‌ను అందిస్తోంది. కాబట్టి ధర, చెల్లుబాటు విషయంలో ఈప్లాన్‌కు ప్రస్తుతానికి మార్కెట్లో తిరుగులేదు.

## రైల్వే ట్రాక్‌పై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు

భారతీయ రైల్వేలు దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో రైళ్లను నడుపుతున్నాయి. వీటిలో ప్యాసింజర్ రైళ్లు, సరుకు రవాణా రైళ్లు కూడా ఉన్నాయి. ఛార్జీలు తక్కువగా ఉండటం కారణంగా సామాన్యులు సైతం రైలు ప్రయాణాన్ని ఇష్టపడుతుంటారు. సౌకర్యవంతమైన సీట్ల నుండి సౌకర్యాలు, టాయిలెట్ సౌకర్యాల వరకు ప్రయాణికుల ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుంది.అదే సమయంలో భారతీయ రైల్వేలు కూడా ప్రతిరోజూ తన ప్రయాణికుల కోసం కొత్త ట్రాక్‌లను వేస్తాయి. కొత్త, అద్భుతమైన వంతెనలను నిర్మించడం ద్వారా రికార్డులు సృష్టిస్తాయి. ఈ క్రమంలో ట్రాక్‌ల మధ్య సౌర ఫలకాలను ఏర్పాటు చేసిన మరో అద్భుతమైన పనిని భారతీయ రైల్వేలు ప్రారంభించాయి.

**సౌర ఫలకాలను ఎక్కడ ఏర్పాటు చేస్తారు?:**

భారతీయ రైల్వేలు రైల్వే ట్రాక్ మధ్యలో సౌర ఫలకాలను ఏర్పాటు చేశాయి. బనారస్ రైల్ ఇంజిన్ ఫ్యాక్టరీ దీనిని ప్రారంభించింది. ఈ 70 మీటర్ల పొడవైన రైలు ట్రాక్‌పై 28 సౌర ఫలకాలను ఏర్పాటు చేశారు. వాటిలో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇవి తొలగించగల సౌర ఫలకాలు. అంటే ఈ సౌర ఫలకాలను అనుకున్నప్పుడు తొలగించుకోవచ్చు. ఈ ప్యానెల్‌ల నుండి విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

**ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది?:**

వారణాసి రైల్ ఇంజిన్ ఫ్యాక్టరీలోని 70 మీటర్ల రైల్వే ట్రాక్ వెంబడి భారత రైల్వేలు ఏర్పాటు చేసిన 28 సోలార్ ప్యానెల్స్ గురించి రైల్వే బోర్డు సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. ఈ ప్యానెళ్లు 15 కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయని, దీనిని ఇంజిన్‌ను నడపడానికి, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చని తెలిపారు.

### 1200 కి.మీ రేంజ్..

## రూ. 1.54 లక్షల భారీ డిస్కౌంట్

### ఈ హైబ్రిడ్ కారు చూస్తే కొనకుండా ఉండలేరు

భారత ఆటోమొబైల్ రంగం అంచలంచలుగా అభివృద్ధి చెందుతోంది. అలాగే ఈ ఆటోమొబైల్ మార్కెట్‌లో హైబ్రిడ్ కార్లకు రోజురోజుకూ డిమాండ్ పెరిగిపోతోంది. దానికి కారణాలు లేకపోలేదు.రోజురోజుకూ పెరిగిపోతోన్న పెట్రోల్, డీజిల్ ధరలు.. అలాగే పొల్యూషన్.. ఈ రెండింటి వల్ల చాలామంది హైబ్రిడ్ మోడళ్ల వైపే మొగ్గుచూపుతున్నారు. ఇక మీరూ హైబ్రిడ్ మోడల్ కోసం చూస్తుంటే.. కొనుగోలు చేసి ఓ లాంగ్ డ్రైవ్ పోదాం అనుకుంటే.. లేట్ ఎందుకు మీకోసం ఓ ఎగ్జాంపుల్ తీసుకోచ్చేశాం. ప్రముఖ కార్ల కంపెనీ మారుతీ సుజుకి.. లగ్జరీ, ప్రీమియం మోడల్‌లో గ్రాండ్ విటారా కార్‌ని లాంచ్ చేసింది. మారుతి సుజుకి నుంచి వచ్చిన ఈ హైబ్రిడ్ మోడల్ ప్రస్తుతం మార్కెట్‌లో హాట్ టాపిక్. జూలై 2025లో ఈ కారు కొనుగోలు చేసేవారికి రూ. 1.85 లక్షల డిస్కౌంట్ ఇవ్వగా.. ఇప్పుడు ఆఉగుస్ట్‌లో ఈ కారుపై రూ. 1.54 లక్షల వరకు డిస్కౌంట్ ప్రకటించింది కంపెనీ. ఈ డిస్కౌంట్ అన్ని వేరియంట్లపై అందుబాటులో ఉంది.

ఆల్ వీల్ డ్రైవ్‌పై డిస్కౌంట్..

మారుతి గ్రాండ్ విటారా హైబ్రిడ్ సిగ్మా, డెల్టా, జీటా, ఆల్ఫా వేరియంట్‌లతో పాటు ఆల్ వీల్ డ్రైవ్ వేరియంట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది మారుతీ సంస్థ. ఈ ధర రూ.



11.42 లక్షల నుంచి రూ. 20.68 లక్షల వరకు ఉంటుంది. ఈ కారు ఫుల్ ట్యాంక్ మీద 1200 కిమీల రేంజ్ ఇస్తుంది.

మారుతి గ్రాండ్ విటారా హైబ్రిడ్ ఇంజిన్..

మారుతి, టయోటా సంయుక్తంగా హైరైడర్, గ్రాండ్ విటారాలను తయారు చేశాయి. హైరైడర్ లాగానే, గ్రాండ్ విటారాలో మైల్డ్ హైబ్రిడ్ ఇంజిన్ ఉంది. ఇది 1462 15తో వస్తోంది. ఇది 6,000 వద్ద 100 శక్తిని, 4400 వద్ద 135 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది మైల్డ్ హైబ్రిడ్ వ్యవస్థను కూడా కలిగి ఉంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ లేదా 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్‌తో జతచేయబడింది. కారు మైలేజ్ గురించి మాట్లాడుతూ, బలమైన హైబ్రిడ్ మైలేజీని అందిస్తుంది. మైల్డ్ హైబ్రిడ్ 5-స్పీడ్ మీ 21.11మైలేజీని ఇస్తుంది. అదే సమయంలో, మైల్డ్ హైబ్రిడ్ 6-స్పీడ్ మైలేజ్ 20.58.

## జియో వినియోగదారులకు షాక్

### -రోజు 1జీబీ డేటా, కాలింగ్ ప్లాన్ నిలిపివేత!




గత సంవత్సరం జూలైలో, జియో, ఎయిర్‌టెల్‌తో సహా అన్ని ప్రైవేట్ టెలికాం ఆపరేటర్లు తమ రీఛార్జ్ ప్లాన్ ధరలను పెంచినప్పుడు భారతీయ మొబైల్ వినియోగదారులు షాక్ అయ్యారు.ఈ సంవత్సరం ఇలాంటి ధరల పెరుగుదల కనిపించనప్పటికీ, ఆపరేటర్లు కొన్ని ప్లాన్ ప్రయోజనాలను సర్దుబాటు చేస్తున్నారు. అయితే ఇటీవల భారతదేశపు అతిపెద్ద టెలికాం ఆపరేటర్ జియో దాని ఆఫర్ల నుండి రోజుకు 1+ప్లాన్‌లను తొలగించింది.కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఇకపై రోజుకు 1%+డేటాను అందించే రీఛార్జ్ ప్లాన్ లేదు. ఇప్పుడు నిలిపివేసిన ఈ ప్లాన్ 28 రోజుల పాటు 1%+ డేటా, అపరిమిత కాలింగ్, రోజుకు 100 లను అందించింది. జియో ఇప్పుడు రోజుకు 1.5%+ప్లాన్‌లను అందిస్తుంది.ఇప్పుడు జియో రోజువారీ డేటా ప్లాన్‌లు 28 రోజుల సర్వీస్‌కు రూ.299 నుండి ప్రారంభమవుతాయి. అంటే గతంలో రూ.249 ప్లాన్‌కు సభ్యత్వం పొందిన వినియోగదారులు అదనంగా రూ.50 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ ధరకు వారు రోజుకు 1.5%+ డేటా, అపరిమిత కాలింగ్, రోజుకు 100 లు పొందుతారు. జియో ఇప్పటికీ తన విలువ రీఛార్జ్ ప్లాన్‌ను రూ.189కే అందిస్తోంది. ఇది అపరిమిత కాలింగ్, మొత్తం 2%+ డేటా, 300 లను 28 రోజుల పాటు అందిస్తుంది.జియో రోజుకు 1%+ డేటాను అందించే ప్రీపెయిడ్ ప్లాన్‌లను తిరిగి ప్రవేశపెడుతుందా లేదా అనేది ఖచ్చితంగా తెలియదు. అయితే, టెలికామ్‌టాక్ నివేదిక ప్రకారం.. కంపెనీ ప్లాన్‌ల గురించి తెలిసిన ఒక మూలం జియోలో ఇప్పటికీ ఈ ఎంపిక అందుబాటులో ఉంటుందని, అయితే ఇది దుకాణాలు లేదా రిటైలర్ల ద్వారా మాత్రమే రీఛార్జ్ చేసుకుంటేనే సాధ్యమవుతుందని పేర్కొంది.ఈ మార్పు 2025 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో జియో సగటు వినియోగదారు ఆదాయం ను పెంచుతుందని భావిస్తున్నారు. కొత్త సెటప్‌తో కస్టమర్లు తమ ప్లాన్‌లను తరచుగా రీఛార్జ్ చేసుకునే అవకాశం ఉంది. లేదా ఖరీదైన ప్యాకేజీలను ఎంచుకునే అవకాశం ఉంది. ఇది కంపెనీ మొత్తం ఆదాయాలలో పెరుగుదలకు దారితీస్తుంది.

## ఎక్స్-షోరూమ్ - ఆన్-రోడ్ ధర మధ్య తేడా ఏమిటి?

### ఇంత వ్యత్యాసం ఎందుకు?

మీరు కారు కొనబోతున్నట్లయితే మీరు రెండు విషయాల గురించి విని ఉంటారు. ఒకటి కారు ఎక్స్-షోరూమ్ ధర, మరొకటి కారు ఆన్-రోడ్ ధర. కానీ రెండింటి మధ్య తేడా ఉంటుంది.ఎక్స్-షోరూమ్ ధర, ఆన్-రోడ్ ధర మధ్య గణనీయమైన వ్యత్యాసం ఉంది.

**ఎక్స్-షోరూమ్ ధర ఎంత?**

కారు ఉన్నవారికి దీని గురించి తెలుసు. కానీ కారు లేనివారికి తెలియదు. కొందరు కారు లేకున్న దీని గురించి తెలిసే ఉంటుంది. ఒక కంపెనీ తన కొత్త కారును ప్రారంభించినప్పుడు అది కారు ఎక్స్-షోరూమ్ ధరను నిర్ణయిస్తుంది. ఇది కారు అసలు ధర కాదు. ఎక్స్-షోరూమ్ ధర అంటే కారుకు సంబంధించిన ఇతర ఖర్చులను కలిగి ఉన్న ధర. ఇది కారు ధర మాత్రమే అని చెప్పవచ్చు. కానీ ఇతర అవసరమైన ఖర్చులను ఎక్స్-షోరూమ్ ధరకు జోడించినప్పుడు ఆన్-రోడ్ ధర ఏర్పడుతుంది.

**ఆన్-రోడ్ ధర ఎంత?**

రోడ్డు పన్ను, బీమా మొదలైన ఇతర అవసరమైన ఖర్చులను కారు ఎక్స్-షోరూమ్ ధరకు



జోడించినప్పుడు దానిని ఆన్-రోడ్ ధర అంటారు. ఇందులో రోడ్డు పన్ను, బీమా, కారు ఉపకరణాల ధర ఉంటాయి. కస్టమర్ చేసిన పూర్తి, చివరి చెల్లింపును ఆన్-రోడ్ ధర అని చెప్పవచ్చు.

రెండింటి మధ్య ఎంత తేడా ఉంది?

మీరు అత్యధికంగా అమ్ముడవుతున్న కార్లలో ఒకటైన మారుతి సుజుకి స్విఫ్ట్ కొనడానికి వెళ్లి దాని బేస్ మోడల్‌ని డల్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 6,49,000. ఇందులో మీరు రోడ్డు పన్నుగా రూ. 60,510, బీమా కోసం రూ. 31,200 చెల్లించాలి. దీనితో పాటు కారు ఎక్స్‌ట్రా ఫిటింగ్ సహా ఇతర చిన్న ఖర్చులకు మీరు కొంచెం ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, మీరు కొనాలనుకుంటున్న వస్తువుల ధరను ఉపకరణాలు కవర్ చేస్తాయి. దీని తర్వాత మీరు కారుకు పూర్తి, తుది చెల్లింపును రూ. 7,41,510 చెల్లించాలి. ఇది కారు ఆన్-రోడ్ ధర. ఈ ధరను ఉదాహరణగా పేర్కొన్నాము. ప్రతి కారు ఆన్-రోడ్ ధర రాష్ట్రం, నగరాన్ని బట్టి మారవచ్చు. మీరు మీ రాష్ట్రం, నగరానికి ఆన్-రోడ్ ధరను తనిఖీ చేయాలి.

ఇది కూడా : ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటంటే 1.2 లీటర్ల కంటే తక్కువ ఇంజన్లు ఉన్న కార్ల ఎక్స్-షోరూమ్, ఆన్-రోడ్ ధరల మధ్య వ్యత్యాసం లక్ష రూపాయల కంటే తక్కువ. మరోవైపు, 1.2 లీటర్ల కంటే ఎక్కువ ఇంజన్లు ఉన్న కార్ల ఎక్స్-షోరూమ్, ఆన్-రోడ్ ధరల మధ్య వ్యత్యాసం లక్ష రూపాయల కంటే ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# అప్పుడు ఆనకట్టలు కట్టలే...ఇప్పుడు నీళ్లు అపుతలేరు...

- కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరంపై కాంగ్రెస్సోళ్లు విషం చిమ్ముతుండ్లు
- ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతున్న మంథని ఎమ్మెల్యే
- సుందిళ్ల గేట్లు ఎందుకు ఎత్తిండ్లో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలె
- లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలు చేస్తాండ్లు
- ఈనాడు గోదారమ్మ గోడు కాంగ్రెస్సోళ్లకు కనబడుతలేదా
- సుందిళ్ల బరాజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్









**రామగిరి, ఆగస్టు 19(ది క్రైమ్ న్యూస్):-** నాలుబ్బై ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరినదిపై ఆనకట్టలు కట్టాలనే ఆలోచన దుద్దిళ్ల కుటుంబం చేయలేదని, ఈనాడు అధికారంలో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని చూడటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని సుందిళ్ల బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారీ వర్షాలు పడి ఎగువనుంచి బారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళ్లు వృధాగా పోతుంటే గోదావరిననది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. ఈనాడు లక్షల క్యూసేక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగ పడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెల్లబోసు కుంటుందన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్ధంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్ని వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సాధ్యం కాదనుకున్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుంటే మంథని ఎమ్మెల్యే ఆయన అడుగులకు మడుగులు ఒత్తుతున్నాడని అన్నారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ సుందిళ్ల బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ఒక ప్రాంతానికి పరిశ్రమనో ప్రాజెక్టు వస్తే దానిలో ఏదైనా సమస్య ఉంటే అక్కడి నాయకులు సరిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలే తప్ప దానిని పూర్తిగా పనికి రాకుండా చేయవద్దని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగుపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# జోనల్ స్థాయి రెస్క్యూ పోటీలకు సింగరేణి సన్నహాలు

- ముఖ్య అధికారులతో కార్పొరేట్ జీఎం సిహెచ్. శ్రీనివాస్ సమావేశం
- ముస్తాబవుతున్న రెస్క్యూస్టేషన్





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సెప్టెంబర్ 10,11 తేదీల్లో రెండు రోజుల పాటు సింగరేణి రామగుండం రీజియన్ మైన్స్ రెస్క్ స్టేషన్ లో నిర్వహిస్తున్న 54 వ జోనల్ స్థాయి మైన్స్ రెస్క్యూ పోటిల పై, రామగుండం రెండవ ఏరియా జిఎం కార్యాలయంలో మంగళవారం రీజియన్ ముఖ్య అధికారుల సమావేశం జరిగింది. పోటిల నిర్వహణపై ఉదయం జీఎం కార్యాలయంలోని కన్ఫెరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో కార్పొరేట్ స్థాయి రక్షణ విభాగం జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, ఏఎల్పి జనరల్ మేనేజర్ కె.నాగేశ్వర రావ్, రెస్క్యూ విభాగం జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డి, రీజియన్ రక్షణ విభాగం జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ పాల్గొని మైన్స్ రెస్క్యూ పోటిల ఏర్పాట్లపై వర్క్ అలకేషన్ ను తెలియజేశారు. ఇక ఈ పోటీల్లో సింగరేణి వ్యాప్తంగా 8 రెస్క్యూ టీములు పాల్గొంటున్నాయి. ఇక ఈ పోటీల్లో రామగుండం ఏరియా.1 నుండి ఒక టీమ్, ఏరియా-2,3, ఎఎల్పి కలిపి ఒక టీమ్, శ్రీరాంపూర్ ఏరియా నుండి ఒక టీమ్, బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల కలిపి ఒక టీమ్, భూపాలపల్లి ఏరియా నుండి ఒక టీమ్, కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు ఏరియాలు కలిపి ఒక టీమ్ గా ఏర్పడి పాల్గొంటున్నాయి. ఇక ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన బ్రిగ్రేడర్లను ఎంపిక చేసి రెండు పురుషుల టీమ్ లను, ఒక మహిళా టీమ్ ను నవంబర్ మాసంలో నాగ్ పూర్ పట్టణంలో జరుగే జాతీయా స్థాయి రెస్క్యూ పోటీల్లో పాల్గొంటాయని కార్పొరేట్ రక్షణ విభాగం జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. సెప్టెంబర్ మాసంలో రామగుండం రీజియన్ మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో జరిగే పోటిల ఆహ్వానితులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా చూడాలని, ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశములో ఏరియా ఎస్ఓ టు జీఎం ఎం.రాముడు, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, ఓసిపి.3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం ధనుంజయ, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డిజిఎం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, డీజీఎం (నిమ్) హుస్సైనీ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డిజిఎం (వర్క్ షాప్) రాంరెడ్డి, రెస్క్యు సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఎస్ఇ (పర్చేజ్) పండరినాద్, డివైపిఎం వేణుగోపాల్, పర్యావరణ అధికారి వేణు కుమార్, (ఐటి) మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక నందన గార్డెన్ లో వైభవంగా నిర్వహించారు. పెద్దపల్లి అధ్యక్షుడు వనపర్తి శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి గంధం శ్రీనివాస్ కోశాధికారి ఇరుగు రాళ్లశ్రీధర్, న్యాయ సలహాదారులు బొంకూరి బాబ్జి, ఉపాధ్యక్షులు పెద్దపల్లి లక్ష్మణ్, తూర్పాటి శ్రీనివాస్ ,పుట్ట సతీష్ ,దాసరి తిరుపతి కార్యవర్గ సభ్యులందరూ మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్. జిల్లా కోశాధికారి అల్లం సతీష్. పెద్దపల్లి సీనియర్ ఫోటోగ్రాఫర్ తూర్పాటి జగన్. రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ గౌడ్. గౌరవ సలదారులు, మైదం కొమురయ్య ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# గట్టుప్పల్‌లో రైతులకు నానో యూరియా, నానో డిఏపీపై అవగాహన

**మునుగోడు (ది క్రైమ్ న్యూస్):** గట్టుప్పల్ మండల కేంద్రంలోని ఏ ర్ ఎస్ కే సెంటర్‌లో ఈరోజు తహసీల్దార్ రాములు, వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా స్టాక్, రికార్డులను పరిశీలించారు. రైతులకు నానో యూరియా, నానో డిఏపీ వినియోగం గురించి మండల వ్యవసాయ అధికారి మైల రేవతి అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ, "నానో ఎరువులు ఖర్చు తక్కువగా, దిగుబడి ఎక్కువగా వచ్చేలా చేస్తాయి. పంటల ఉత్పాదకత పెంచడంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తాయి. అంతేకాక రైతుల శ్రమను కూడా తగ్గిస్తాయి" అని పేర్కొన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ, నానో ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ లు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

## - టీబీ అలార్ట్ డిఓ- శ్రీనివాస్



**ముత్తారం.ఆగష్టు.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్స్‌ను మంగళవారం టీబిఅలార్ట్ ఇండియా ప్రోగ్రామ్ జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్ సందర్శించారు. టీబీ నివారణకు అన్ని రకాల మందులు లభిస్తున్నాయని వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి నట్లయితే వెంటనే నయం చేయవచ్చని అన్నారు.రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే ప్రతి ఒక్కరూ తేమడ పరీక్షలు చేయించు కోవాలన్నారు. వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి నట్లయితే వెంటనే నివారించవచ్చని అన్నారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు ఉచితంగా లభిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల కిరణ్



**రామగిరి, ఆగస్టు 19(ది క్రైమ్ న్యూస్):-** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి గా మంథని మండలం సూరాయ్యపల్లి గ్రామానికి చెందిన ఆకుల కిరణ్ పటేల్ ను నియమిస్తూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా విశేష సేవలు అందించి సంఘ సంక్షేమం కోసం కృషి చేసినందుకు గాను రాష్ట్ర నాయకత్వం గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేశారు. ఆకుల కిరణ్ నియామకం పట్ల పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి, రామగుండం నియోజకవర్గం బాద్యుడు అమెరిశెట్టి రామస్వామి పటేల్, మంథని నియోజకవర్గం బాద్యుడు మచ్చ కుర్తి చంద్ర మౌళి పటేల్, కార్యదర్శి బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్ కరీంనగర్ నగర్ నాయకులు జిల్లా అధ్యక్షలు బొమ్మ రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు పటేల్, కార్యదర్శి ధమారా కొండా సంతోష్, ముప్పిడి సునీల్ పటేల్, మంచిర్యాల గాదె సత్యనారాయణ పటేల్, చెన్నూర్ అర్నె సమ్మయ్య పటేల్, పున్నం చెంద్ పటేల్, మంథని టౌన్ అధ్యక్షుడు కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 22న జాబ్ మేళా నిర్వహణ

## - జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 22న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ సంస్థలో 120 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, 40 ఫార్మసిస్ట్, 20కష్టం సేల్స్ అసోసియేట్, 30 స్టాక్ పిక్కింగ్ ప్యాకింగ్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఫార్మసిస్ట్ పోస్టులకు డిప్లోమా/ డిగ్రీ ఇన్ ఫార్మసీ, కస్టమర్ సేల్స్ అసోసియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 30 లోపు ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 22 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310323, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ప్రకటనలో తెలిపారు.

# నీటిని వృధా చేయకండి..

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్




**జమ్మికుంట ఆగస్టు 19 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటిని నిల్వ చేసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు వచ్చేటప్పుడు తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని వృధా చేయకుండా వాటికి క్యాప్ లు బిగించాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీరు అధిక స్పీడ్ తో వస్తాయని, అదే మాదిరిగా ఆఫ్ చేసినప్పుడు రివర్స్ లో కూడా ప్రజలు వాటర్ లో వేసిన, ఇంటి ముందు డ్రైనేజ్ లో వేసిన పైప్ నుండి నీటిని వెనక్కి తీసుకొని, పైప్ లోనే స్టోర్ చేసుకుంటాయని, నీటిని మళ్ళీ విడుదల చేసినప్పుడు తిరిగి అదే పైపు నుండి నీరు వచ్చి దానిని సేవించిన వారికి రోగులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు గమనించి పైపులకు డమ్మీలు బిగించుకోగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మీ ఇంటి చుట్టూ పరిసరాలలో కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, వారంలో రెండు రోజుకు డ్రై డే నిర్వహించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మధుమేహం ఉన్నవారికి ఏ పిండి రొట్టె షుగర్ లెవల్స్ పెంచదు!



బ్రెడ్, పిజ్జా, బర్గర్, పాస్తా వంటి ఆహారాలు చాలా మందికి ఇష్టం. అయితే అవి ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. బ్రెడ్ నుండి పాస్తా వరకు ఈ రకమైన ఆహారాలు పిండితో తయారు అవుతాయి. అయితే పిండి శరీరానికి ప్రమాదం కలిగించేది. పిండితో చేసిన ఆహారాన్ని తినడం వల్ల బరువు పెరుగుతారు. ఊబకాయం వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. ఇది టైప్-2 మధుమేహం, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిండితో చేసిన బ్రెడ్‌కు కూడా దూరంగా ఉండాలి. డయాబెటిస్‌లో పిండితో చేసిన ఆహారాలు అస్సలు పని చేయవు. మీరు పిండికి బదులుగా రొట్టె చేయడానికి ఎలాంటి పిండిని ఉపయోగిస్తారు? మీరు గోధుమ పిండి లేదా సాదా పిండి బ్రెడ్ తినవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇంకా ఎలాంటి పిండిని తినవచ్చో తెలుసుకుందాం. రాగుల పిండిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మధుమేహం, కొలెస్ట్రాల్, ఊబకాయంతో బాధపడేవారు రాగుల పిండిని ఉపయోగించవచ్చు. గ్యాస్, అజీర్ణ సమస్యల నుండి విముక్తి పొందడానికి జొన్న పిండిని ఉపయోగించండి. మీరు గ్లూటెన్ రహిత ఆహారం కోసం చూస్తున్నట్లయితే, మీరు జొన్న పిండితో చేసిన రొట్టెని ప్రయత్నించవచ్చు. ఇది గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఓట్స్‌తో చేసిన పిండిని తినవచ్చు. ఈ మిల్లెట్ లాంటి తృణధాన్యాల పిండితో చేసిన రొట్టెలు పిండి ఆధారిత ఆహారాల కంటే చాలా ఆరోగ్యకరమైనవి. అవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. గరం పిండి, జొన్నలు, రాగుల పిండి వంటివి మార్కెట్‌లో సులభంగా దొరుకుతాయి. మీరు కొబ్బరి పిండిని కూడా ఉపయోగించవచ్చు. డయాబెటిక్ రోగులకు కొబ్బరి పిండి మేలు చేస్తుంది. కొబ్బరి పిండితో కుకీలు, లడ్డూలు, రొట్టెలు చేస్తే మంచిది. బాదం పిండిని ఇతర పిండి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. బాదం పిండిలో అధిక ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మీరు కేకులు, మఫిన్లు చేయడానికి బాదం పిండిని ఉపయోగించవచ్చు. ఈ పిండితో చేసిన ఆహారాన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. (ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. వీటిని అనుసరించే ముందు నిపుణులను సంప్రదించండి.

# పాదాల్లో కనిపించే ఈ లక్షణాలు.. గుండెపోటుకు సంకేతం కావొచ్చు..



ఇటీవల గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. చిన్న వయసు వారు కూడా గుండె పోటుకు గురికావడం అందరినీ కలవరపెడుతోంది. అయితే గుండె జబ్బులను త్వరగా గుర్తించి, చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తుంటారు. పలు రకాల లక్షణాల ఆధారంగా గుండెపోటును ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి ఓ లక్షణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలివేటెడ్ కొలెస్ట్రాల్, కాళ్ల వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతాలుగా నిపుణులు చెబుతున్నారు. కాళ్లలో వాపు గుండె వైఫల్యానికి సంకేతంగా నిపుణులు చెబుతున్నారు. రక్తప్రసరణలో సమస్యలు కూడా గుండె వైఫల్యానికి కారణమ తెలిసిందే. రక్త ప్రసరణలో సమస్య ఉంటే.. పాదాలలో నీరు నిండుతుంది. దీంతో ఇది పాదం వాపునకు దారి తీస్తుంది. అందుకే కాళ్లలో వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతంగా చెబుతుంటారు. అందుకే కాళ్లు వాపునకు గురైతే ఎట్టి పరిస్థితుల్లో లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పాదాలు, చీలమండలు, పొత్తికడుపు వాపు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాళ్లు, పాదాలలో వాపును పెరిఫెరల్ ఎడెమా అంటారు. దీంతో కాళ్లు బరువుగా ఉంటాయి. చర్మంలో కూడా వాపు లక్షణాలు కనిపిస్తాయి. బూట్లు ధరించడంలో ఇబ్బంది ఉంటుంది. అలాగే వాపు కూడా పాదాలు వేడిగా, గట్టిగా మారడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ చిట్కాలు పాటించాలి..చెడు కొలెస్ట్రాల్ పెరుగుదల గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుందని తెలిసిందే. అలాంటి పరిస్థితిలో, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆయిల్ ఫుడ్‌ను వీలైనంత వరకు తగ్గించాలి. ప్రతీ రోజూ కచ్చితంగా వ్యాయామం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉప్పును పూర్తిగా తగ్గించాలి. శరీరంలో సోడియం పరిమాణం పెరిగితే అది వాపునకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో సమయాన్ని వృథా చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు.

## జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్.. పరిశోధనల్లో వెల్లడి



శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది అధిక బలహీనత, అలసట కలిగిస్తుంది. రోగి ఇటువంటి స్థితిలో జున్ను తింటే, త్వరగా కోలుకుంటాడని నిపుణులు అంటున్నారు. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# ప్రమాదాల నివారణలో ప్రధాన పాత్ర సూపర్ వైజర్లదే

## • సింగరేణి ఏరియా జీఎం వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** గనుల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ సూత్రాలను అమలు చేస్తూ, ఉత్పత్తి, ఉత్పాదకతల సాధనలో ప్రధాన భూమికను పోషించాల్సిన బాధ్యత ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల దేనని సింగరేణి రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. గనుల వృత్తుల శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో స్తానిక సింటార్ఫ్ భవనంలో రెండవ రోజు మంగళవారం కొనసాగుతున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల శిక్షణా తరగతులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సూపర్ వైజర్ల ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏరియా కు చెందిన ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ లు హెడ్ ఓవర్ మేన్లు, ఓవర్ మెన్లు, మైనింగ్ సర్దార్లు, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఫోర్మెన్లకు ఈ నెల 18 నుండి 30 వరకు రెండు వారాల పాటు, ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్షణతో కూడిన విధులను నిర్వహిస్తూ, ఉత్పత్తి ప్రమాణాల్లో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర ముడివడి ఉంటుందన్నారు. మారుతున్న కాలాన్ని అనుసరిస్తూ, అభివృద్ధి పథంలో నూతన సాంకేతిక పరిజ్ఞాన్ని అంది పుచ్చుకోవాలని సూచించారు. ఇక ఈ పునర్చరణ తరగతుల ద్వారా, పనిలో నైపుణ్యత పెంపొందించు కునే విధంగా ఉపయోగ పడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఉద్యోగుల నిర్లక్ష్యం ఒకవైపు, కాగా దురదృష్టవశాత్తు మరోవైపు గనుల్లో ప్రమాదాలు జరుగు తున్నాయన్నారు. ప్రమాదాల నివారణకు ఎస్ఓపి, ఎస్ఎంపిలను తప్పని సరిగా అమలు చేయాలని శిక్షణ పొందుతున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లకు సూచించారు. ఇంకా ఈ సందర్శనలో ఆయనతో పాటు రామగుండం రీజియన్ రక్షణ జీఎం ఎస్.మధుసూదన్, ఏరియా ఎస్. ఎస్ఓ టూ





జీఎం ఎ.రాముడు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఎంవిటిసి ట్రైనింగ్ మేనేజర్ సుభాష్, అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ విశ్వనాధ రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు

## • కమాన్పూర్ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ప్రెస్ మీట్

**మంథని, ఆగస్టు 19 (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే నిరసన దీక్ష పేరిట బిజెపి నాయకుల కపట దీక్షలి లి విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్‌లి లికమాన్ పూర్‌లి : అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్. ఎస్.అన్వర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే నిరసన దీక్ష పేరిట బిజెపి నాయకుల కపట దీక్ష చేపట్టారని విమర్శించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే మెజారిటీ గ్రామాల్లో కోట్లాది రూపాయలతో మెజార్టీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టింది మీకు తెలియదా..?, తాసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణం కోసం పాత భవనాన్ని తొలగిస్తున్న పనులు మీ కళ్ళకు కనబడటం లేదా..? అని ప్రశ్నించారు. కమాన్ పూర్ శ్రీపాద రావు విగ్రహం నుంచి పెంచికల్ పేట రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు నాలుగు కోట్లు కేటాయించగా టెండర్ పూర్తి అయింది.. వర్షాలు పడుతుండటంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో ఆలస్యం జరుగుతున్నది.. దీనిపై రాజకీయమా..? అని అన్నారు. రాజాపూర్ లోని మంగపేట బ్రిడ్జి నిర్మాణానికి మూడు కోట్ల ఐదు లక్షలు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. కమాన్ పూర్ పెద్ద మండలాన్ని మూడు ముక్కలు చేసింది ఎవరో మీకు తెలియదా..? తప్పు వారు చేస్తే మాపై నిందలా..! అని మండిపడ్డారు. పుట్ట మధు మంథని ఎమ్మెల్యేగా ఉండి మండలాన్ని మూడు ముక్కలు చేసినప్పుడు బిజెపి నాయకులు ఎందుకు నోరు మెదపలేదు..? అని ప్రశ్నించారు. తనను కమాన్ పూర్ జడ్పిటిసి గా గెలిపిస్తే పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ అయ్యి కమాన్ పూర్ మండలాన్ని రాష్ట్రంలోనే మోడల్ మండలంగా చేస్తానని పుట్ట మధు చెప్పి తట్టడు మట్టి కూడా పోయలేదు కదా..? మరి ఇన్ని రోజులు మీ నోర్లు మూతపడ్డాయా..? అని ధ్వజమెత్తారు. త్వరలోనే కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుంచి శ్రీపాద విగ్రహం వరకు రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టుతాం.. ఆ



దిశగా మా నాయకుడు మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు చర్యలు చేపట్టాలని తెలిపారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మండలాన్ని చిన్న భిన్నం చేసిన బిజెపి నాయకులు ఎందుకు నోరు మెదపలేదు.. బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కయ్యారు కాబట్టే పదేళ్లు నోరు నిలపలేదా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు కపట దీక్షలు మాని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, ఏఎంసి డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్, జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గడప కృష్ణమూర్తి, మాజీ కో ఆప్షన్ ఎండి. ముస్తాక్, కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, నవునూరి నర్సాగౌడ్, చాట్ల రాయమల్లు, బోనాల సత్యం, చాట్ల గట్టయ్య, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

## • ము.కా.స రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణ లోపు సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మంగళవారం సభ్యత్వ నమోదు ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష్యం మేరకు సభ్యత్వం చేయాలని సూచించారు.

జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి జిల్లా సభ్యత్వ నమోదును పర్యవేక్షించాలని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య పటేల్ రామగుండం నియోజకవర్గం బాధ్యునిగా, అమెరిశెట్టి రామస్వామి పటేల్ మంథని నియోజకవర్గం బాధ్యునిగా, మచ్చుకుర్తి చంద్రమౌళి పటేల్ పెద్దపల్లి



నియోజకవర్గం బాధ్యునిగా సభ్యత్వ నమోదు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి మంగళరాపు లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ మాట్లాడుతూ వచ్చే నెల రాష్ట్ర కార్యవర్గం సమావేశంలోపు ప్రతి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. సమావేశములో ఆకుల కిరణ్ పటేల్, బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్, జడల సురేందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, కనకం అమర్ బాబు, దామరకొండ సంతోష్, ముప్పిడి సునీల్, గాదె సత్యనారాయణ, అర్నె సమ్మయ్య, పున్నం చంద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను, నూతనంగా ఇంచార్జీ బాధ్యతలు చేపట్టిన నాయకులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు....

**తిమ్మాపూర్, ఆగస్టు 19,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లికి చెందిన చిట్యాల నరేష్ (28), కరీంనగర్ కు చెందిన కుర్ర లక్ష్మణ్ (35)అనే ఇద్దరు మంగళవారం సాయంత్రం రేణికుంట వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా నల్లగొండ వద్ద ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని నిందితులిద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలుపుతూ ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కేసులు తప్పవని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.




# ధర్మారంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు



**ధర్మారం, ఆగస్టు,19 (ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ధర్మారం మండలంలోని ధర్మారం మండలం ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ లు ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ అధ్యక్షులు జి. కంటేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆర్. ముకుందరావు, కోశాధికారి బి.భూపతి, ఉపాధ్యక్షులు బి. తిరుపతిరావు, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ◆ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ◆ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి, ఆగస్టు -19:(ది క్రైమ్ న్యూస్):** వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం మహా ముత్తారం మండలంలోని ముత్తారం - యామనపల్లి కేశవాపూర్ - పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లు తో భారీ కేండింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాగుల్లో చేపలు పెట్టేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. రహదారిపై నీళ్లు పారుతున్నందున ప్రజల రావాణా ఏ విధముగా చేస్తున్నారని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అజాం నగర్ మీదుగా వెళ్తున్నారని ప్రయాణం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ డిఈ రవీందర్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ ఓ అనూష తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో ఎటునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ









**భూపాలపల్లి, ఆగస్టు -19: (ది క్రైమ్ న్యూస్):** మంగళవారం ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలు మరియు ఆసుపత్రిలను ప్రాంతీయ సమన్వయకర్త హరిసింగ్, అసిస్టెంట్ గిరిజన అభివృద్ధి అధికారి క్షేత్రీయ, బాలికా అభివృద్ధి అధికారి సుగుణ మరియు సంబంధిత వైద్య అధికారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. 1. ఎస్టీ బాలుర హాస్టల్ గొల్లబుధరం 2. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులం రెసిడెన్షియల్ స్కూల్ బాలికల కాటారం 3. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులం రెసిడెన్షియల్ స్కూల్ బాలుర కాటారం 4. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం 5. ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర పెగడపల్లి. మరమ్మతులు, అసంపూర్ణ భవనాల మంజూరు, సమగ్ర మరమ్మతులు, స్టాక్‌ల సాధారణ తనిఖీ, రిజిస్టర్‌లు మరియు పనితీరును తనిఖీ చేశారు. స్టోర్ రూమ్‌తో పాటు ఆహారం, పారిశుధ్యం అన్నీ పరిశీలించి మరియు సంబంధిత ప్రిన్సిపల్ లను మరియు ప్రధానోపాధ్యాయులను పాఠశాలలు నిర్వహణ, నాణ్యమైన ఆహారాన్ని అందించడంపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# ఈ ఆహారంతో కిడ్నీలు పదిలం

కిడ్నీలను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పోషకాలతో నిండిన సమతులాహారం కీలకం. ఆహార నియమాల్లో చిన్నపాటి మార్పులతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. సోడియం, పాస్ఫరస్, పొటాషియంతో కూడిన ఆహారం అధికంగా తీసుకోవడం కిడ్నీలపై అదనపు భారం మోపుతుంది. ఇతర కాంప్లికేషన్స్ తలెత్తకుండా ఈ తరహా ఆహారాన్ని తగిన మోతాదు మించకుండా చూసుకోవాలి. అధిక ప్రొటీన్ ఆహారం కూడా కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో మూత్రపిండాలపై పనిభారం పెంచుతుంది. ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలు తీసుకుంటే వాటిలో ఉండే పోషకాలు, యాంటీఆక్సిడెంట్ల కిడ్నీ పనితీరుకు ఊతమిస్తాయి. పండ్లు, కూరగాయలతో పాటు తృణధాన్యాలను తీసుకోవడం, బీపీ, శరీర బరువును అదుపులో ఉంచుకోవడంతో కిడ్నీ పనితీరు మెరుగవుతుంది. విటమిన్స్, మినరల్స్‌తో కూడిన ఆహారం కిడ్నీలకు మేలు చేయడంతో పాటు రోజంతా ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండేందుకు ఉపకరిస్తాయి. ఇవి వాపు ప్రక్రియ నివారించి, రోగ నిరోధక వ్యవస్ధను ఉత్తేజితం చేస్తాయి. కిడ్నీ వ్యాధితో బాధపడేవారు పోషకాహారంతో పాటు సమతులాహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కిడ్నీల ఆరోగ్యానికి పండ్లలో ముఖ్యంగా జామ, యాపిల్, పియర్, పపాయ, పైనాపిల్ తీసుకోవాలని చెబుతున్నారు. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ కిడ్నీలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఇక ఐరన్, విటమిన్ కే వంటి కిడ్నీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పాలకూర, కేల్ వంటి ఆకుకూరలు తీసుకోవాలి. ఫైబర్ అధికంగా ఉండే బ్రౌన్ రైస్, క్వినోవా కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఫిష్, తోఫు వంటి లీన్ ప్రొటీన్ కిడ్నీ ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## ఈ అద్భుతమైన ఆకుపచ్చపండు రోజూ తింటే.. డాక్టర్‌తో పని లేదు.. మందుల అవసరమే ఉండదట..!

సీజనల్ పండ్లలో అవోకాడో ఒక ప్రసిద్ధ పండు. అవకాడోలో చాలా పోషకాలు ఉన్నాయి. ఇది అధిక కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు , ఫైబర్, ఖనిజాలు, ప్రోటీన్లతో సహా అవసరమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఇది రుచికరమైన, పోషకమైన పండు. అవకాడో మన జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది మధుమేహం, క్యాన్సర్, అజీర్ణం, డయేరియా వంటి వ్యాధుల నుండి ఉపశమనాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. అవకాడో పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఆర్థరైటిస్‌లో మేలు చేస్తుంది: ఆర్థరైటిస్‌లో అవకాడో చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది. ఇది కీళ్ళు, కణజాలం, కండరాల వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. మోకాళ్ల నొప్పులను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర నియంత్రణ : అవకాడో అధిక కొవ్వు, తక్కువ కార్బోహైడ్రేట్ ఆహారం. తక్కువ కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అవకాడో అనేది శక్తిని పెంచే ఆహారం. అధిక రక్తపోటు నుండి ఉపశమనం: అవోకాడో ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది రక్త కణాలను నయం చేయడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. క్యాన్సర్‌లో మేలు చేస్తుంది: ప్రోస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో అవకాడో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. మోనోశాచురేటెడ్ కొవ్వులో కెరోటినాయిడ్లు తగినంత ఉంటాయి.. ఇది క్యాన్సర్‌ను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అవకాడో పండ్లలో ఫ్లేవనాయిడ్స్, సపోనిన్లు, టానిన్లు ఉంటాయి. ఈ సమ్మేళనాల సహాయంతో ఇది ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యలు, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. చర్మ సమస్యలను నయం చేయడానికి : యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉండే అవకాడోస్ తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అవకాడో అనేక చర్మ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో మేలు చేస్తుంది.

# శరీరం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే వీటిని తప్పక తీసుకోవాలి.. లేదంటే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే!

ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు సరిపడా నీళ్లు తాగాలని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ రోజువారీ పనుల్లోపడి నీటిని సమృద్ధిగా నీళ్లు తాగరు. రోజంతా గడచిన తర్వాత ఎక్కువ నీరు తాగలేదనే విషయం గుర్తుంది. కానీ ఇలా మళ్లీ మళ్లీ జరిగితే, మీరు పెద్ద ఇబ్బందుల్లో పడతారు. అందుకే రోజంతా తగినంత నీరు త్రాగాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వేసవిలో శరీరంలో నీటి శాతాన్ని పెంచడానికి, నీటి శాతం ఎక్కువగా ఉండే కొన్ని రకాల పండ్లు, కూరగాయలను కూడా తినవచ్చు. అవసరమైతే, పండ్ల రసాలు కూడా తాగవచ్చు. ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత 1 గ్లాసు నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. రోజులో ప్రతి భోజనానికి కనీసం అరగంట ముందు ఒక గ్లాసు నీరు త్రాగాలి. ఇలా చేస్తే ఆహారం జీర్ణమవడంతోపాటు ఆహారంలోని పోషకాలు సమృద్ధిగా శరీరానికి అందుతాయి. నిమ్మకాయ-పుదీనా లేదా దోసకాయ-తులసి ఆకులతో తయారు చేసిన నీటిని కూడా త్రాగవచ్చు. నీటి రుచి మారడంతో, మళ్లీ మళ్లీ నీరు తాగాలనే విషయం మీరు గుర్తుంచుకుంటారు. మొదట్లో కాస్త కష్టంగా అనిపించినా క్రమంగా అది అలవాటుగా మారుతుంది. ఇది మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. అనేక వ్యాధుల నుంచి తేలిగ్గా బయటపడవచ్చు. శరీరం హైడ్రేట్ గా ఉండాలంటే తాజా పండ్లు తినాలి. ఎండాకాలం వచ్చిందంటే చాలు పుచ్చకాయలు మార్కెట్‌లో అధికంగా దొరుకుతాయి. ప్రతిరోజూ కొన్ని పుచ్చకాయ ముక్కలు తినడానికి ప్రయత్నించాలి. పుచ్చకాలయలోని పోషకాలు శరీరంలో నీటి కొరతను తీరుస్తుంది. పంటినొప్పికి.. ఇంటి చిట్కాలు పంటినొప్పి.. భరించలేని సమస్య. దాని ప్రభావం ముఖం, తలమీద కూడా ఉంటుంది. కారణం ఏదైనా పంటినొప్పికి మనవాళ్లు ఇంటిచిట్కాలకే ప్రాధాన్యం ఇస్తారు.

## బీకేర్‌ఫుల్..! శరీరంలో ఈ ఖనిజం లోపం ఉంటే జుట్టు నెరిసిపోతుందట..

అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటేనే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే.. మనం తీసుకునే ఆహారంలో ఖనిజాలు, విటమిన్లు, పోషకాలు ఉండేలా చూసుకోవాలి.. అలాంటి ముఖ్యమైన ఖనిజాల్లో రాగి ఒకటి.. రాగి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది.. కానీ ఇది తక్కువ పరిమాణంలో అవసరం. ఈ పోషకం ఎర్ర రక్త కణాలు, ఎముకలు, బంధన కణజాలం, ఐకాపర్ కొలెస్ట్రాల్ ప్రాసెసింగ్, మీ రోగనిరోధక వ్యవస్థ సరైన పనితీరు, కడుపులో శిశువుల అభివృద్ధికి కూడా కాపర్ అవసరం.. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ఆరోగ్యకరమైన వయోజన వ్యక్తికి ప్రతిరోజూ 900రాగి అవసరం.. ఈ పోషకం లోపం వల్ల అలసట, బలహీనత, తరచుగా అనారోగ్యం, బలహీనమైన, పెళుసుగా ఉండే ఎముకలు, జ్ఞాపకశక్తి కోల్పోవడం, నడవడంలో ఇబ్బంది, చలికి సున్నితత్వం, లేత చర్మం, జుట్టు నెరిసిపోవడం, కంటి చూపు కోల్పోవడం వంటి సమస్యలు వస్తాయి.. అందుకే.. కాపర్ రిచ్ ఫుడ్స్ ను తప్పనిసరిగా తీసుకోవాలి.. రాగి సమృద్ధిగా ఉండే పదార్థాలు ఏంటో ఇప్పుడు తెలుసుకోండి.. కాపర్ రిచ్ ఫుడ్స్.. నట్స్‌ను పోషకాల నిధి అని పిలుస్తారు. వీటిలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో రాగి కూడా సమృద్ధిగా లభిస్తుంది. బాదం, వేరుశెనగ లాంటి వాటని తింటే ఈ పోషకానికి లోటు ఉండదు  రొయ్యలు సముద్రపు అడుగుభాగంలో ఎక్కువగా ఉంటాయి. ఇంకా పలు ప్రాంతాల్లో వీటిని పెంచుతారు. రొయ్యల మాంసంలో తక్కువ కొవ్వు ఉంటుంది. అంతేకాకుండా అధిక ప్రోటీన్, సెలీనియం, విటమిన్ 12తో సహా పలు విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. అంతేకాకుండా, ఇందులో రాగి కూడా పుష్కలంగా ఉంటుంది. డార్క్ చాక్లెట్: డార్క్ చాక్లెట్‌ని ఇష్టపడని వారంటూ ఎవరూ ఉండరు.. ఇందులో కోకో ఘనపదార్థాలు సమృద్ధిగా ఉంటాయి. తక్కువ చక్కెర కంటెంట్ కూడా ఉంటుంది. వీటిలో రాగి పుష్కలంగా లభిస్తుంది. ఇందులో నువ్వులను రాగి పవర్‌హౌస్ అని కూడా పిలుస్తారు. ఆకు కూరలు: గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ దాదాపు అన్ని మంచివే.. వీటిలో అన్ని రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్, విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం, ఫోలేట్ ఇందులో ఉంటాయి. బచ్చలికూర, పాలకూర లాంటివి తింటే శరీరంలో రాగి లోపం అనే మాటే ఉండదు.

# పంటినొప్పికి.. ఇంటి చిట్కాలు



పంటినొప్పి.. భరించలేని సమస్య. దాని ప్రభావం ముఖం, తలమీద కూడా ఉంటుంది. కారణం ఏదైనా పంటినొప్పికి మనవాళ్లు ఇంటిచిట్కాలకే ప్రాధాన్యం ఇస్తారు. అలాంటి ప్రభావవంతమైన చిట్కాలు ఓ ఐదు ఉన్నాయి. అయితే, ఇవి వైద్యుడి చికిత్సకు ప్రత్యామ్నాయాలు మాత్రం కాదు. చిట్కాలు ప్రయోగించినా పంటినొప్పి తగ్గలేదంటే వైద్యుణ్ని సంప్రదించడం మానుకోవద్దు. ఉప్పునీళ్లు ఉప్పులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఉప్పునీళ్లను పుక్కిలించినప్పుడు నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించిపోతుంది. నొప్పి, మంట కూడా తగ్గిపోతుంది. దీనికోసం ఓ గ్లాసు గోరువెచ్చటి నీళ్లలో టీస్పూన్ ఉప్పు కలుపుకోవాలి. ఈ ద్రావణాన్ని ఓ ముప్పై సెకండ్లపాటు పుక్కిలించి ఉమ్మేయాలి. ఇలా రోజులో కొన్నిసార్లు చేస్తూ ఉండాలి. ముఖ్యంగా తిన్న తర్వాత, పడుకునే ముందు పుక్కిలించడం మర్చిపోవద్దు. లవంగం నూనె పంటినొప్పి ఉపశమనానికి వందల ఏండ్లుగా లవంగం నూనెను ఉపయోగిస్తున్నారు. ఇందులో కూడా ఎనల్జీసిక్, యాంటీబ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువే. లవంగం నూనెలో ఉండే యూజెనాల్ అనే మూలకం పంటినొప్పి నుంచి తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది. పత్తి ఉండను తీసుకుని దాన్ని కొన్నిచుక్కల లవంగం నూనెతో తడపాలి. తర్వాత నొప్పిగా ఉన్న దంతాలు, చిగుళ్ల దగ్గర మర్దన చేయాలి. రోజులో పలుమార్లు ఇలా చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మంచుముక్కలు ఓ పల్చటి వస్త్రంలో మంచుముక్కలు తీసుకోవాలి. దీంతో నొప్పి ఉన్న దగ్గర్లో బుగ్గపై రుద్దుకోవాలి. ఇలాఓపది పదిహేను నిమిషాలపాటు చేస్తేనొప్పి ఉన్నచోట మొద్దుబారినట్టుగాఉంటుంది.పంటినొప్పిని తప్పించుకోవడానికి ఈ ప్రక్రియను కొన్నిగంటలకోసారి చేస్తూ ఉండాలి. పెప్పర్‌మింట్ టీ దీనిలో పుదీనా ఉంటుంది. దీనికి నోటిని చల్లగా చేస్తూ తిమ్మిరి కలగజేసే గుణాలు ఉంటాయి. పెప్పర్‌మింట్ టీని నోట్లోకి తీసుకోవడం ద్వారా పంటినొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. చల్లటి పెప్పర్‌మింట్ టీని నోట్లో ఓ ముప్పై సెకండ్లపాటు పుక్కిలించి ఉమ్మేయడం మంచిది. పెప్పర్‌మింట్ టీ బ్యాగ్‌ను నొప్పి ఉన్నచోట ఉంచినా ఇదే ఫలితం ఉంటుంది. ఇలా వీలైనన్ని సార్లు చేయాలి. వెల్లుల్లి వెల్లుల్లిలో యాంటీమైక్రోబియల్, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. దీనిలో ఉండే అలిసిన్ చెడు బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఓ వెల్లుల్లి రేకును మెదుపుకోవాలి. దీన్ని నేరుగా చిగుళ్లు, పంటిపై ఉంచాలి. వెల్లుల్లి రేకును, పేస్టును చప్పరించినా మంచి ఫలితాలే ఉంటాయి.

## పంచామృతం అంటే ఏంటి..? ఎలా తయారు చేసుకోవాలి.. ఆరోగ్యానికిది అమృతంతో సమానం..!



దేవుడికి పంచామృతాలతో అభిషేకం చేస్తారు. భారతీయ సంప్రదాయం ప్రకారం, పంచామృతం అనేది పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార లేదా బెల్లం మిశ్రమం. ఇవి ఐదు పవిత్ర పదార్థాలు హిందూ మతంలో ఆరాధన, భక్తిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పంచామృతం హోమం హవన్, పూజ సమయంలో అనేక మతపరమైన ఆచారాలలో ఉపయోగిస్తుంటారు. ఈ ఐదు పదార్థాలను ఉపయోగించడం ద్వారా, దేవునికి అంకితమైన పవిత్రమైన, స్వచ్ఛమైన నైవేద్యం సిద్ధమవుతుంది. ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని సమతుల్యం చేయడానికి దోహదం చేస్తుంది. ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పండ్ల నుంచి వచ్చే రసం గానీ, కొబ్బరి నీళ్లు గానీ కలిపితే పంచామృతం అవుతుంది. ఐదు పవిత్ర పదార్థాలతో తయారు చేసే ఈ పదార్థం.. దేవుడికి అభిషేకం చేయడానికి, పూజలో ఉపయోగిస్తారు. పంచామృతాన్ని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి? పూజలో పంచామృతాన్ని ఎందుకు ఉపయోగిస్తారు..? ఇక్కడ తెలుసుకుందాం.. పంచామృతం ప్రయోజనాలు: 1. పాలు: పాలు స్వచ్ఛత, పోషణకు చిహ్నంగా పరిగణించబడతాయి. 2. పెరుగు: పెరుగు ఆరోగ్యం, శ్రేయస్సుకు చిహ్నంగా పరిగణించబడుతుంది. 3. నెయ్యి: నెయ్యి జ్ఞానం, కాంతికి చిహ్నంగా పరిగణించబడుతుంది. 4. తేనె: తేనె మాధుర్యం, జీవితానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. 5. గంగాజలం: గంగాజలం స్వచ్ఛతకు చిహ్నంగా పరిగణించబడుతుంది. పంచామృతం ఆచార ప్రయోజనాలు: పంచామృతం దేవతలను అభిషేకించడానికి ఉపయోగిస్తారు. దేవతలకు పంచామృతాలతో అభిషేకం చేయడం వల్ల దేవతలు త్వరగా ప్రసన్నమవుతారని, భక్తుల కోర్కెలు నెరవేరుతాయని విశ్వాసం. పూజలో కూడా పంచామృతాన్ని ఉపయోగిస్తారు. పంచామృతాలతో దేవుడిని పూజించడం ద్వారా పూజా ఫలాలు రెట్టింపు అవుతాయని విశ్వాసం. ఆధ్యాత్మిక ప్రయోజనాలు: పంచామృతం మనస్సును శాంతపరచడంలో, ఏకాగ్రతను పెంచడంలో సహాయకరంగా పరిగణించబడుతుంది. పంచామృతం ప్రతికూల శక్తిని వదిలించుకోవడానికి, సానుకూల శక్తిని ఆకర్షించడంలో సహాయపడుతుందని విశ్వసిస్తారు.

## పరగడుపున టమాటాలు తింటే ఇలా అవుతుందా..? ఖచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయం ఇది..!

ఇంట్లో కూరగాయలు, పప్పు రుచిని పెంచడానికి ఉపయోగించే టమాటాలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. టమాటాలను తరచుగా కూరలు, సలాడ్‌లు, సూప్‌లు, చట్నీలలో ఉపయోగిస్తారు. టమాటాలు చర్మ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పనిచేస్తాయి. టమాటాలను అందం కోసం కూడా చాలా హెూం రెమెడీస్ లో ఉపయోగిస్తుంటారు. అంతే కాదు, టమాటాలను అనేక సౌందర్య ఉత్పత్తులలో కూడా ఉపయోగిస్తారు. టమాటాలో విటమిన్ సి, లైకోపీన్, విటమిన్ కె, పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. టమాటా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది . టమోటాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. టమాటా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.. 1- బాగా పండిన టమాటాలను ఉదయం పూట నీళ్లు తాగకుండా ఖాళీ కడుపుతో తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. 2- రికెట్స్‌తో బాధపడుతున్న పిల్లలకు రోజూ ఒక గ్లాసు టమాటా రసం ఇవ్వాలి. దీంతో వారికి ఎంతో మేలు జరుగుతుంది. 3- టమాటా తినడం వల్ల పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి మెరుగుపడుతుంది. 4- బరువు తగ్గడానికి, మీరు టమాటాలు తినండి. మీరు టమాటాను సలాడ్‌లో కూడా చేర్చుకుని తినవచ్చు. లేదా 1-2 గ్లాసుల టమాటా రసం చేసుకుని కూడా తాగొచ్చు. 5- ఆర్థరైటిస్‌తో బాధపడేవారు టమాటా తినాలి. టమాటా జ్యూస్‌లో సెలెరీని కలిపి తాగడం సహాయపడుతుంది. 6- గర్భిణీలకు కూడా టమాటా మేలు చేస్తుంది. దీని కారణంగా శరీరానికి విటమిన్ సి లభిస్తుంది. గర్భధారణ సమయంలో శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 7- కడుపులో నులిపురుగుల సమస్య ఉంటే ఖాళీ కడుపుతో టమాటా ఎండుమిర్చి కలిపి తింటే మంచిది. 8- రోజూ పచ్చి టమాటాలు తింటే ముఖం మెరుస్తుంది. 9- టమాటా తినడమే కాకుండా ముఖానికి రాసుకుంటే ముఖం కాంతివంతంగా మారుతుంది. ఇందుకోసం టమాటా గుజ్జును ముఖానికి రాసుకుంటే మెరుపు వస్తుంది. 10- టమాటా తినడం మధుమేహంలో ప్రయోజనకరంగా ఉంటుంది. కంటి చూపును మెరుగుపరుస్తుంది.

# నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

◆ ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష
◆ ప్రస్తుత నీటి నిల్వ, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర అంశాల పై ఆరా





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం లోని ఎల్లంపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత? వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రస్తుతం 35 గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు నుంచి భారీ ఎత్తున వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని, ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లు, చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు. నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రామగుండం మండలం లోని ముంపు ప్రాంతం మల్కాపూర్ గ్రామంలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలో నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీఈ సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. సత్యనారాయణ, డీఈ బుచ్చి బాబు, శరత్ బాబు,తహసిల్దార్ ఈశ్వర్, ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులలో ఆకస్మిక తనిఖీ



**లక్షెట్టిపేట, ఆగష్టు 19,(ది క్రైమ్ న్యూస్):** పట్టణంలో ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా సరిపడా రైతులకు అందుబాటులో ఉందని ఎవరైనా డీలర్స్ ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు విధిగా స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలని సూచించారు. రైతుల అవసరం మేర మాత్రమే ఎరువులు తీసుకోవాలని, పంట కాల మొత్తానికి అవసరమైన ఫర్టిలైజర్ ఒకేసారి తీసుకోవడం వల్ల మిగతా రైతులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. యూరియా అవసరానికి మించి వాడడం వల్ల చీడపీడలు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండా వెంకటాపూర్, ఇటిక్యాల మరియు గుల్ల కోట ద్వారా 300 టన్నుల యూరియాను రైతులకు ఇదివరకే పంపిణీ చేశామన్నారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ చత్రునాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి, మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**మంథని, ఆగస్టు 19 (ది క్రైమ్ న్యూస్):** 6వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమాన్పూర్ మండల్ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కమిటీ ప్రమాణ స్వీకారం అనంతరం డాగురే గారి చిత్రానికి పూల మాల వేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమాన్పూర్ మండల్ ఫోటో, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని మంగళవారం రోజున స్థానిక ఆదివరాహ స్వామి దేవాలయంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ,అనంతరం కెమెరా డాగురె గారి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, మండల అధ్యక్షులు కొండి అనిల్ కుమార్ , ఉపాధ్యక్షులు బర్ల సది, ప్రధాన కార్యదర్శి దబ్బెట సంతోష్ , కోశాధికారి జంగిలి పోచాలు , మాజీ అధ్యక్షులు వడ్లకొండ తిరుపతి, సందవేణి నాగరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, పోల్దసారి రమేష్, మాజీ కోశాధాకారి కొత్తపల్లి సతీష్, గోస్కుల కుమార్, ముత్యం సతీష్,నారాయణ, కుమార్, అనీల్, చింటూ, కుమార్,సాయి, అభి,లి సుధాకర్ , తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాసాని జ్ఞానేశ్వర్ 71వ జన్మదిన వేడుకలు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పిల్లి శేఖర్ ఆధ్వర్యంలో



**మంథని, ఆగస్టు 19 (ది క్రైమ్ న్యూస్):** బలహీనవర్గాల ఆశాజ్యోతి, ముదిరాజుల రథసారధి జాతిరత్న శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాజీ ఎం.ఎల్.సి, మాజీ జెడ్.సి. చైర్మన్, అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు 71వ జన్మ దినోత్సవ వేడుకలు ఆదివారహ స్వామి టెంపుల్‌లో పూజలు నిర్వహించి కేక్ కట్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ-పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ముదిరాజ్ గారు, నూనె రాజేశ్రం, అనవేనా సదయ్య ముదిరాజ్ , బర్ల సదానందం, మూల సరోజన, పిడుగు నర్సయ్య, పిడుగు బీమాలింగు, కొలిపాక రాజయ్య, అనవేనాలక్ష్మిరాజం, పోల్దసారి సాయి కుమార్, పిడుగు శేఖరయ్యా, గుండా నర్సయ్య, కొలిపాక శంకర్, మబ్బు శంకర్, పిట్టల తిరుపతి, పెయ్యాలా తిరుపతి, నేరేటి గట్టయ్య, పెయ్యాలా కానుకయ్య, వేల్పుల రమేష్, పెయ్యాలా ఓదెలు, తీగల సంపత్, ఐలవేణి మల్లయ్య, లింగయ్య, వెంకటి, రాకేష్, పిడుగు స్వామి, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## "సర్దార్ పాపన్న"కు బిసి ఉద్యోగుల నివాళులు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా ఓసిపి.3 ప్రాజెక్టుకు చెందిన బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. సంఘం నాయకులు నవీన్ సూచన మేరకు ఉదయం ప్రాజెక్టు షావెల్, డ్రిల్ సెక్షన్లలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో, నాయకులు వాసంశెట్టి మార్కండేయ ముఖ్యఅతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల నివాళి అర్పించారు. ఇంకా ఈ వేడుకల్లో నాయకులు కిరణ్, సంఘ సభ్యులు, స్థానిక కార్మికులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా ఆశ వర్కర్లకు హామీలు ఇచ్చి నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

◆ ఆశాలకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలి ◆ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్
◆ సిఐటియు మండల నాయకులు సల్వోజ్ రామలింగాచారి



**మునుగోడు (ది క్రైమ్ న్యూస్):** మంగళవారం రోజున తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మర్రిగూడ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ కి ఆశల 18 డిమాండ్లతో వినతి పత్రం డాక్టర్. అరుణతారకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ ఆశాలకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని సకాలంలో ఫిక్స్ వేతనం 18000 ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు నేటికీ జులై నెల పారితోష్ కాలు రాలేదు నేటికీ పారితోషకాలు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు అనే ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారు. గతంలో ఉన్నంత అధికారులు ఆశా వర్కర్ల పారితోష్కాలను ప్రతినెల ముగింపు 30వ తేదీ లోపు చెల్లించేవారు కానీ ఇప్పుడు ఆశా వర్కర్లకు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదు దానికి అనుగుణంగా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు ఈరోజు. పీహెచ్సీ ముందు ధర్నా చేయడం జరిగింది. 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్ నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి. ఉన్నతాధికారులు ఆశ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చల్లో ఇచ్చిన అన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికీ అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం ఆశా వాళ్లకు ఇచ్చిన హామీలను పాటు అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పిలుస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు సమస్యల పరిష్కారం కోసం కోటి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నత అధికారులు 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని మట్టి ఖర్చులు 50 వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు ఇస్తామని టార్గెట్ రద్దు చేస్తామని ప్రమోషన్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. అయినా ఇప్పటివరకు ఆశాల సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలి పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఎన్ఎం జిఎన్ఎమ్ ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం జిఎన్ఎమ్ పోస్టులు డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు దారి చేయాలని డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం. పండుగలకు సెలవులు నిర్వహిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని వివిధ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్వోజ్ రామలింగాచారి. సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ. జంపాల వసంత. ఏర్పుల పద్మ. పందుల పద్మ. భీమనపల్లి అరుణ. మెండు విజయమ్మ. వారాల శోభ. అందుగుల యాదమ్మ. దామర యాదమ్మ.. సునీత. మంజుల. దుర్గమ్మ. సబిత. ఏర్కొండ రాఘవేంద్ర. జాజాల అనిత. తదితరులు పాల్గొన్నారు విజయవంతం చేశారు.

## రామగిరిలో ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**రామగిరి, ఆగస్టు 19(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలను జిల్లా జాయింట్ సెక్రటరీ జ్యోతుల ప్రవీణ్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఫోటోగ్రఫీ ప్రాధాన్యం గురించి మాట్లాడారు. ఒక ఫోటో వంద ప్రశ్నలకు సమాధానం చెబుతుందని, చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో మాత్రమేనని, ఎన్నో అనుభూతులను వ్యక్తం చేసే మాధ్యమం ఫోటోగ్రఫీ అని వక్తలు పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లుగా సేవలందిస్తున్న ప్రతి ఒక్కరూ ధన్యులమని భావిస్తూ ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ జ్యోతుల ప్రవీణ్ కుమార్, మండల అసోసియేషన్ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యాంసాని మహేష్, కోశాధికారి ఒజ్జె ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఐలి కుమార్, జగన్, జంజర్ల సంతోష్, బైరి రాజబాబు, కోరకొప్పుల సంతోష్, కొంద్రా సంజీవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొండి



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** మాతా రిసెర్చ్ ఇన్స్ ట్యూట్ వారి సౌజన్యం లో ఈ నెల 20న బుధవారం స్తానిక సిఈఆర్ క్లబ్ లో ఆయుర్వేద వైద్య శభిరం నిర్వహిస్తున్నట్లు డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్ తెలిపారు. మంగళవారం ఆయన ప్రజాతంత్ర తో మాట్లాడుతూ.. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఈ ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్



**ముత్తారం.ఆగష్టు.19.(ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్‌లో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84 వ కాన్వొకేషన్ సందర్భంగా ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ పట్టాను దర్యాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ పొందాడు.ఈ డాక్టరేట్ పట్టాను ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ ప్రధాన అతిథిగా హాజరై డాక్టర్ సంతోష్ కుమార్కు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,ఓయూ వీసీ ఏం కుమార్, ప్రొఫెసర్ ప్యాకల్టీ, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణం లోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో లక్ష్య పాఠశాల చైర్మన్, ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి, ప్రముఖ న్యాయవాది డాక్టర్ ముస్తాక్ అలీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అడ్మిన్ ఇంచార్జ్ తబ్రేజ్ ఖాన్ మాట్లాడుతూ రానున్న రోజులలో ముస్తాక్ అహ్మద్ మరెన్నో పదువులు పొందాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందిచడంలో ముందు ఉండాని ఆకాంక్షించారు. ఆయన జన్మదినం సందర్భంగా స్ఫూర్తి మానసిక వికలాంగుల లో కేక్ కట్ చేసి,పండ్లను పంపిణి చేయడం చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గున్నారు.

## పుట్లూరు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయండి కుందు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి



**అనంతపురం :** బిజెపిశింగనమల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సింగనమల అసెంబ్లీ, అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం లో ఉన్నటువంటి వాతావరణ పరిస్థితులు వలన, నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఉన్నటువంటి ప్రజలకు వాతావరణ పరిస్థితులు వలన, తుఫాన్ మరియు గాలుల వలన విష జ్వరాలు, దగ్గు ,జలుబు మరియు డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ లాంటి జ్వరాలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులలో పిల్లలు, వృద్దులు వారికి మెరుగైన చికిత్స కోసం అన్ని మండల కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ప్రోత్సహించాలని నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అలాగే రాష్ట్రంలో ఉన్న వాతావరణ పరిస్థితుల వలన, అవసరం ఉన్న చోట, భారతీయ జనతా పార్టీ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మెడికల్ క్యాంపులను ప్రోత్సహించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోమడ రాము, మొద్దుగల్ల గంగాధర్,ముప్పగౌని స్వరూప్,బొనసి బంగారు గౌడ,పెద్దింటి ఆంజనేయులు, ఎం.వి సుబ్బయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


## చింతలపూడి నియోజకవర్గంలో ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలి



**చింతలపూడి :** చింతలపూడి నియోజకవర్గంలో ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఎమ్.మల్లికార్జున నాయక్ గారిని కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గిరిజన శాఖ ముఖ్య కార్యదర్శి గారిని కలసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తగిన నిధులు విడుదల చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పిచింతలపూడి నియోజకవర్గంలో అనేక గిరిజన గ్రామాలు ఉన్నాయని వాటి లో మౌలిక సదుపాయాలు అభివృద్ధికి కోరారు.

## నార్పల మండలంలోని పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించండి ఎస్ ఎఫ్ ఐ

**అనంతడిపోలో వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరిమలగిరి,రాచేపల్లి సూర్యప్రకాష్**



**అనంతపురం :** నార్పల మండలంలోని దుగుమర్రి, నీళ్ల తోటి పల్లి, తుంపెర, గొల్లపల్లి, సిద్ధరాచర్ల, పప్పూరు, గడ్డం నాగేపల్లి, చామలూరు తదితర గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఉన్న బస్సులు వెళ్లడం లేదని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ టిఓరామాంజనేయులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తరిమెల గిరి, సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ నార్పల మండలంలోని వివిధ పల్లెలకు మంచి రోడ్డు సౌకర్యాలు ఉన్న విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలలకు రావడానికి బస్సులు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు బస్సు రూట్లల్లో పల్లెలు ఉన్న బస్సు లేకపోవడంతో ఆటోలలో ప్రయాణించి మండల కేంద్రంలోని విద్యాసంస్థలకు వెళ్తున్నారు. దీంతో విద్యార్థులకు ప్రమాదాలు జరిగేటటువంటి పరిస్థితులు కూడా జరిగాయన్నారు. అలాగే కొంతమంది పేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థులు రాకపోకలకు ఇంట్లో తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వకపోవడంతో పూర్తిగా చదువులు ఆపేసేటువంటి పరిస్థితులు నెలకొన్నాయన్నారు.79 ఏళ్ల స్వతంత్ర భారతదేశ ంలో ఇంకా ఇప్పటికి తారు రోడ్డు సౌకర్యాలు ఉన్న బస్సులు ఆ గ్రామాలకి వెళ్లకపోవడం తీవ్ర విచారకం"మన్నారు. అదేవిధంగా బస్సులు లేకపోవడం వల్లే కొంతమంది విద్యార్థులువిద్యకు దూరమయ్యేటువంటి పరిస్థితులు నెలకొన్నాయి అంటే ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉండదు అని అన్నారు. ప్రభుత్వం ఉచిత బస్సుల కోసం ప్రస్తుతం బస్సుల్లో కొనుగోలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే నార్పల లోని వివిధ గ్రామాలకు బస్సు సర్వీసులు పునరుద్ధరించి విద్యార్థులకు ప్రయాణ బారాలని తగ్గించాలన్నారు.

## రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి : రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్)



**అనంతపురం :** రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్)రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా ఇంటర్వ్యూలు లేకుండా భర్తీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి విన్నవిస్తున్నమన్నారు రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లోని దాదాపు 3000 పైగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాం. అలాగే విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల్లోని అధ్యాపక పోస్టులను భర్తీ చేయకపోవడం వలన నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా చాలా సంవత్సరాలుగా నోటిఫికేషన్లు లేకపోవడం వలన అర్హతను కోల్పోవడంతో నిరాశకు గురి అవుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యర్థులకు వెంటనే విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని విన్నవిస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ జాతీయ కన్వీనర్ జీ నాగభూషణం ఆర్య రాష్ట్ర కోకన్వీనర్లు మావిటి శ్రీరాములు బి ఉమా శంకర్ ఎం ఓబులేసు బి రాజశేఖర్ రామకృష్ణ జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ రాయలసీమ కో కన్వీనర్లు టి ఆదినారాయణ లక్ష్మీనారాయణ వరప్రసాద్ యుగంధర్ ఎన్ రాఘవేంద్రరావు ఆర్ మహేష్ నాయక్ పవన్ కుమార్ సాయినాథ్ యాదవ్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో నకిలీ మద్యం కలకలం



**ఏలూరు జిల్లా :** నకిలీ మద్యాన్ని తయారుచేసి బెల్టు షాపులకు అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ వేగవరానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు గత కొంతకాలంగా నకిలీ మద్యం తయారుచేస్తున్నట్టు వెల్లడించిన అధికారులు 99 బ్రాండ్ మద్యం బాటిల్లను షాపులో కొనుగోలు చేసి దానిలో 30 ఎంఎల్ లిక్కర్ను బయటకు తీసి కొనుగోలు చేసిన క్యాప్ లతో సీల్ తయారీదారుల వద్ద నుండి 20వేల మద్యం బాటిళ్ల క్యాపులు, సుమారు 600కు పైగా కాళీ మద్యం ఓ ఏ బి బాటిళ్లు స్వాధీనం అలాగే 96 నకిలీ మద్యం బాటిళ్లు తయారీదారుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న అధికారులు

# దోమ కాటు ప్రజారోగ్యానికి చేటు

**(20 ఆగష్టు "ప్రపంచ దోమల దినం" సందర్భంగా)**

దోమలు చాలా చిన్నవి. కీటకాల జాతికి చెందిన దోమలు 3 నుంచి 10 మిమీ వరకు పొడవు కలిగిన ఉంటాయి. చిన్నవే కదా అని చిన్న చూపు చూస్తే కాటు వేసి చేటు తెచ్చి పెడతాయి. దోమ కాటు వల్ల ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రాణాంతక వ్యాధులు కలుగుతున్నాయి. దేమలు పెరగడానికి అనువైన వాతారణం భారత్‌లో ఉండడంతో దోమ కాటు వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా, వానాకాలంలో నీరు నిలువ ఉండడం, పచ్చదనం పెరగడంతో దోమల సంఖ్య పెరగడానికి అనువైన వాతావరణం తోడవడంతో మలేరియా, డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులు సోకడం జరుగుతోంది. పేదరికం, పరిసరాల అపరిశుభ్రత, నిరక్షరాస్యత, అవగాహన లేమి కారణంగా దోమ కాటు సమస్య భారత ప్రజలకు ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా అవతరిస్తున్నది.

**నోబెల్ బహుమతి గ్రహీత డా: రొనాల్డ్ రోస్ విశేష కృషి:** దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతుందనే వాస్తవాన్ని బ్రిటీష్ మెడికల్ ఆఫీసర్ డా: రొనాల్డ్ రోస్ అనే శాస్త్రవేత్త 20 ఆగష్టు 1897 రోజు ప్రపంచానికి తెలిపినందున, దాని ప్రాధాన్యానికి గుర్తుగా ప్రతి ఏట 20 ఆగష్టు రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ దోమల దినం" లేదా "వరల్డ్ మస్కిటో డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఇండియన్ మెడికల్ సర్వీసు ద్వారా సికింద్రాబాదు రెజిమెంట్‌లో వైద్య సేవలు అందిస్తూ, రోనాల్డ రోస్ చేసిన పరిశోధనల్లో దోమల జీవిత చక్రం, దోమ కాటు సంబంధ ప్రయోగాల నిర్వహించి మలేరియా వ్యాధికి కారణం దోమ కాటు మాత్రమే అని రుజువు చేయడం, ప్రపంచానికి 20 ఆగష్టు 1897 రోజున ప్రకటించడం, 1902లో నోబెల్ బహుమతి సహితం పొందడం జరిగింది.

**దోమ కాటు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు:** దోమల బెడద లేకుండా చూసుకోవడం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, రోగులకు వైద్య సేవలు విస్తరించడం, జాగ్రత్తలు సూచించడం లాంటి విషయాలను ప్రచారం చేయడానికి ప్రపంచ దోమల దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. నివాస పరిసరాల్లో నీటిని నిలువ ఉండకుండా చూసుకోవడం, నిలువ ఉన్న నీటి పాత్రలపై మూతలు పట్టడం, మురికి కాలువల్లో నీటిని ప్రవహించే విధంగా జాగ్రత్త పడడం, నిలువ ఉన్న నీటిలో దోమల గుడ్లను తినగలిగే అంబూచియా లాంటి చేపలు వేయడం, దోమనాశక పెస్టిసైడ్స్ పిచికారి చేయడం, దోమలను తరమడానికి పొగ యంత్రాలను వినియోగించడం, ఇంటిలో దోమ తెరలను వాడడం, దోమలను తరిమే రిపెలెంట్స్‌ను వాడడం, శరీరాన్ని పూర్తిగా వస్త్రాలతో కప్పుకునే విధంగా బట్టలు వేసుకోవడం, రోగ లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడా లాంటి ప్రచారాలను కలిగించడం తప్పనిసరి అని తెలుసుకోవాలి.

**దోమ కాటు వ్యాధుల ప్రధాన లక్షణాలు :** దోమ కాటు సమస్య పట్టణాలు, పల్లెల్లో సహితం కనిపిస్తున్నది. దోమలు 3,500 ఉపజాతులుగా మానవాళి ఆరోగ్యాలను హరించే ప్రయత్నాలను చేస్తున్నాయి. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రధానమైన ప్రాణాంతక వ్యాధులు పలు రకాల వ్యాధులు కలుగుతాయి. దోమ కాటు వల్ల సోకుతున్న వ్యాధుల రోగ లక్షణాలుగా తల నొప్పి, శరీర నొప్పులు, కీళ్ల వాపులు, కీళ్ల నొప్పులు, చర్మ దురద, వాంతులు, తీవ్ర చలి జ్వరాలు, చెమట పట్టడం, అలసట, నీరసం, నాడీ సంబంధ లక్షణాలు కలుగుతాయి. 'మస్కిటో' అనబడే స్పానిష్ పదానికి "లిటిల్ ఫ్లై (చిన్న ఈగ)" అని అర్థం. తన ఆహారంగా మానవ రక్తాన్ని పీల్చుకునే దోమలు పలు రకాల వ్యాధులను కలిగిస్తున్నాయి. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం మలేరియా కేసులు 11 పేద దేశాల్లోనే కనిపిస్తున్నాయి. దోమ కాటు వల్ల మిలియన్ల ప్రజలు రోగాలతో బాధ పడడంతో పాటు అనేకులు మరణించడం కూడా గమనిస్తున్నాం. దోమలను మన దరికి రాకుండా చూసుకోవడం, వ్యక్తిగత–పరిసరాల పరిశుభ్రత పాటించడం, దోమల వ్యాప్తి పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, అవగాహనను పెంచుకోవడం, ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం, దోమలు పెరగకుండా నిరోధించే చర్యలు చేపట్టడంలో సఫలం అయితే దోమ కాటు వ్యాధి రహిత ప్రపంచం సుసాధ్యం అవుతుంది.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# విపత్తు హెచ్చరికలతో అప్రమత్తం చేస్తున్న రేడియో !

**(20 ఆగష్టు "జాతీయ రేడియో దినం" సందర్భంగా)**

ప్రపంచ మానవాళికి ఆత్మీయ నేస్తంగా గత 130 ఏండ్ల నుంచి సమాచార వినోద విజ్ఞాన క్రీడా సమకాలీన వార్తలను ఇంటింటి చేర్చుతున్న ఎలక్ట్రానిక్ ఉపకరణంగా రేడియో అమూల్య సేవలను అందిస్తున్నది. టెలివిజన్, ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ రాకతో రేడియో వినియోగం కొంత తగ్గినా, నేటికీ మారుమూల మానవాళి మనసులను సహితం దోస్తున్న ఉపకరణం రేడియో మాత్రమే. నమ్మకానికి పెట్టింది పేరు మన రేడియో. సాపేక్షంగా చవకైన సాధనంగా రేడియో ప్రపంచ వార్తలను క్షణాల్లో అందిస్తూ, సహజ/మానవ తప్పిద విపత్తుల సమయంలో ప్రజలకు విలువైన సమాచారాన్ని అందిస్తున్న రేడియో ప్రాధాన్యం ఎన్నటికీ చెక్కుచెదరదు. వాహన ప్రయాణ సమయాల్లో మనందరికీ ఉపయోగకరమైన రేడియో మన నిత్య స్నేహితుడిగా వ్యవహరిస్తున్నది.

**రేడియో ఆవిష్కరణ - అనేక ప్రయోజనాలు:** 1895లో ఇటాలియన్ గుల్లిమో మార్కోనీ ఆవిష్కరించిన రేడియో కాలక్రమంలో 1919లో అమెరికాలో తొలి రేడియో స్టేషన్ ప్రారంభం కావడం, 1939లో ఎఫ్ఎం రేడియో ప్రసారాలు ప్రారంభం అయ్యాయి. 1994లో డిజిటల్ రంగులు అద్దుకోని 24 – గంటల సమాచార వితరణ ప్రసారాలు చేస్తున్న రేడియో నేటికీ ప్రతి ఇంట్లో మారుమోగుతానే ఉన్నది. ప్రపంచవ్యాప్త సమాచారం, విద్య, వైజ్ఞానిక, వ్యవసాయ, వినోద, వాతావరణ హెచ్చరికలు, స్థానిక వార్తలు, సంగీతం, లలిత గీతాలు, క్రీడా విశేషాలు, రన్నింగ్ కామెంటరీలు, చర్చలు, మార్కెటింగ్ అంశాలు, సమకాలీన సమస్యలు లాంటి అనేక అంశాలను నిత్యం మన వద్దకు చేర్చుతున్న రేడియో ప్రయోజనాలు అనంతం.

**జాతీయ రేడియో దినం-2025:** పాశ్చాత్య దేశాలు, ముఖ్యంగా అమెరికా చొరవతో ప్రతి ఏట 20 ఆగస్టు రోజున "జాతీయ రేడియో దినం (నేషనల్ రేడియో డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. రేడియో విలువను అవగాహన పరచడం, నవ్య టెక్నాలజీలను అందిపుచ్చుకొని అవసర మార్పులు చేసుకుంటూ నేటికీ రేడియో తన ఉనికిని చాటుకుంటూనే ఉన్నది. ప్రపంచ రేడియో దినం వేదికగా స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ రేడియో ప్రసారాలు నిర్విరామంగా కొనసాగడాన్ని ప్రజలకు అవగాహన పరచడం కూడా జరుగుతుంది. అంతర్జాల డిజిటల్ టెక్నాలజీలను అందిపుచ్చుకొని వాతావరణ సమాచారాన్ని, వాతావరణ మార్పుల కట్టడికి నడుంబించిన మన నమ్మకమైనా మిత్రుడు రేడియో అంటూ ఏకరువు పెట్టడం కూడా జరుగుతుంది.

**మానవాళి శ్రేయస్సులో రేడియో:** ప్రపంచ మానవాళిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాతావరణ ప్రతుల మార్పులను ప్రజల చెత్తకు చేర్చుతూ పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వాతావరణ స్థాపన, పౌర సమాజ పాత్రను సహితం వివరించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో రేడియో ప్రధాన భూమికను నిర్వహిస్తున్న వేళ జాతీయ రేడియో దినం సందర్భంగా రేడియో మాద్యమంగా వాతావరణ మార్పులు, వాతావరణ కార్యాచరణకు శక్తివంతమైన సాధననగా రేడియో నిర్వహిస్తున్న ప్రచారాలు నిర్వహించడం జరుగుతుంది. జాతీయ రేడియో దినం వేదికగా కార్యశాలలు, వెబినార్లు, సదస్సులు, చర్చలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, విద్యా వైజ్ఞానిక సమావేశాలు లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించాలి.నేటి ఆధునిక డిజిటల్–ఏఐ యుగ ంలో కూడా రేడియో అవసర మార్పులు చేసుకుంటూ మానవాళి ప్రియ విశ్వాస నేస్తంగా రేడియో సేవలు అందిస్తున్న వేళ అందరికీ ప్రపంచ రేడియో దినోత్సవ శుభాకాంక్షలను తెలుపుకుందాం, రేడియో ప్రసారాలతో ప్రయోజనం పొందుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# తరగని పునరుత్పాదక ఇంధనాలే భవిష్యత్తు ఆశాకిరణాలు

**(20 ఆగష్టు "జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం" సందర్భంగా)**

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదినం రోజున భారత ప్రభుత్వ పునరుత్పాదక శక్తి మంత్రిత్వశాఖ 2004 నుంచి ప్రతి ఏట నిర్వహిస్తున్న "జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం" లేదా "నేషనల్ రెన్యువబుల్ ఎనర్జీ డే" పాటించడం జరుగుతున్నది. పునరుత్పాదక లేదా తరగని శక్తి వనరులను విరివిగా వాడుకోవడం, అవగాహన కలిపించడం, ప్రయోజనాలను వివరించడం, తరిగే శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించడం, పునరుత్పాదక శక్తిని సులభంగా ఉత్పత్తి చేయడం, పునరుత్పాదక శక్తి అభివృద్ధికి తగిన సాంకేతిక పరిజ్ఞానాలను మెరుగుపరచడం లాంటి అంశాలను సామాన్య జనాలకు వివరించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం సందర్భంగా పోటీతత్వంతో తరగని ఇంధనాలను ఉత్పత్తి చేయడం, సమిష్టిగా శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతకు కృషి చేయడానికి నేటి ప్రభుత్వమా కాకుండా పౌర సమాజం కూడా నిరంతర కృషిని కొనసాగించాలి.

**పునరుత్పాదక తరగని సుస్థిర ఇంధనాలు:** సహజ వనరుల నుండి ఎంత కాలం వాడినా, ఎంత పరిమాణం ఉత్పత్తి చేసిన తరగని ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి చేసే శక్తిని 'పునరుత్పాదక లేదా తరగని శక్తి' అని అంటాం. సూర్యరశ్మి (సౌర శక్తి), గాలి (పవన శక్తి), సముద్రం (అలల శక్తి), నదులు లేదా జలాశయాలు (జల విద్యుత్తు శక్తి), నీటి బుగ్గలు (భూ ఉష్ణ శక్తి), బయో మాస్ (జీవ ఇంధనాలు) వంటి సహజ తరగని శక్తి వనరుల నుంచి ఉత్పన్నం చేస్తున్న శక్తిని "పునరుత్పాదక లేదా తరగని శక్తి లేదా సాంప్రదాయేతర శక్తి" అని అర్థం చేయుకోవాలి. అనాదిగా మనం వాడుతున్న సాంప్రదాయ వనరులైన బొగ్గు, డీజిల్, పెట్రోల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటి వనరులను శిలాజ ఇంధనాలు లేదా సాంప్రదాయ తరిగే ఇంధనాలుగా పిలుస్తున్నాం. ఇవి ప్రకృతిలో పరిమితంగా ఉంటాయి. వీటిని వాడిన కొద్దీ క్రమంగా తగ్గుతాయి. కొంత కాలం తర్వాత ఈ వనరులు పూర్తిగా అయిపోవచ్చు. ఇలాంటి భూమి నుంచి లభించే శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు విడుదల అవడం వల్ల భూతాపంతో పాటు పర్యావరణ కాలుష్య సమస్య కూడా ఉత్పన్నం అవుతున్నది.

**పునరుత్పాదక విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో 3వ స్థానంలో భారత్:** పునరుత్పాదక శక్తి వినియోగం ఫలితంగా వాతావరణ కాలుష్యం తగ్గడం, కార్బన్ ఉద్గాలు తగ్గడంతో భూతాపం అదుపులో ఉండడం, నిరంతరం అందుబాటు ఉంటూ సుస్థిరాభివృద్ధికి దోహదపడడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. నేటి వరకు భారత దేశంలో ఉత్పత్తి అవుతున్న 452 గీగా వాట్ల విద్యుచ్ఛక్తిలో దాదాపు 46 శాతం (191 గీగా వాట్లు) పునరుత్పాదక శక్తి వినియోగపడుతున్నది. నేడు దేశవ్యాప్తంగా 203 గీగా వాట్ల విద్యుత్తు తరగని ఇంధన వనరుల నుంచి ఉత్పత్తి అవుతుండగా, 2030 నాటికి 500 గీగా వాట్ల సామర్థ్యానికి పెంచాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నది. ప్రపంచ దేశాల్లో అధికంగా పునరుత్పాదక శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశాల జాబితాలో (అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత) భారత్‌కు 4వ స్థానం లభించడం హర్షదాయకం. పునరుత్పాదక శక్తి వనరుల్లో సౌర శక్తి, పవన శక్తి అగ్ర భాగాన ఉన్నాయని గమనించాలి. నేడు భారత్‌లో ఇంటింటా సౌరశక్తి వినియోగం పెరుగుతోంది. పునరుత్పీదక శక్తి వనరుల పట్ల అవగాహన పెరుగుతోంది. మనం కూడా మన ఇండ్లలో సోలార్ ఎనర్జీ యూనిట్లను ఏర్పాటు చేసికుందాం. ఆర్థికంగా లాభపడుతూ పర్యావరణ కాలుష్యాలను తగ్గిద్దాం. సోలార్ యూనిట్ల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం భారీగా సబ్సిడీని ఇస్తూ ప్రోత్సహించడం సంతోషదాయకం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం...

**యూరియాను బ్లాక్ మార్కెట్ చేస్తూ, దళారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు.**
**యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది..**
**బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్...**



**కరీంనగర్ :** వానాకాలం పంటలకు సాగుకు సరిపడా యూరియా అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు అర గోస పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించాల్సిన కోటా ప్రకారం సరిపడా ఎరువులను అందిస్తున్న ప్రభుత్వం రైతులకు సక్రమంగా యూరియాను సరఫరా చేయలేకపోతుందన్నారు. ముఖ్యంగా యూరియా ను కొంతమంది బ్లాక్ మార్కెట్ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీంతో యూరియాను బ్లాక్ మార్కెట్ చేసే దళారులు రెచ్చిపోతున్నారని , యూరియా విషయంలో తీవ్ర కొరతను సృష్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తు, నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి శతవిధ ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా యూరియా కొరత ఇక్కడ ఎందుకు ఉంటుందని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో రామగుండం లాంటి ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించి యూరియా కొరత లేకుండా చూడడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయాన్ని ముఖ్యంగారైతులు గ్రహించాలన్నారు. యూరియా విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా విషయంలో రాజకీయాలు మానుకొని , రైతులను గోస పెట్టకుండా సరిపడా యూరియాను అన్నదాతలకు అందించ దానికి తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలి మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు





భారత మాజీ క్రికెటర్ కేదార్ జాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో జరగనున్న మ్యాచ్‌ను బహిష్కరించాలంటూ భారత జట్టుకు ఆయన విజ్ఞప్తి చేశాడు. "భారత జట్టు ఈ మ్యాచ్ ఆడకూడదు. ఇది జరగకూడదనేది నా అభిప్రాయం మాత్రమే కాదు. నేను నమ్ముతున్న విషయం. భారత జట్టు ఎక్కడైనా పాకిస్థాన్‌ను ఓడించగలదు. కానీ, ఈ మ్యాచ్ అసలు జరగకూడదు' అని జాదవ్ పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో అభిమానుల మధ్య చర్చలు జోరుగా సాగుతున్నాయి. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి.. ఆ తర్వాత భారత్ -పాకిస్తాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో భారత జట్టు పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడకూడదని మాజీ ఆటగాళ్లు, అభిమానులు కలిసి బీసీసీఐకి విజ్ఞప్తి చేస్తున్నారు. కేదార్ జాదవ్‌కు ముందు మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సహా పలువురు మాజీలు ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.ఈ ఏడాది ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరుగనున్నది. బీసీసీఐ ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్నది. భారత్ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న ఆడనున్నది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో హైవోల్టేజ్ మ్యాచ్ జరుగుతుంది. అయితే, ఈ మ్యాచ్‌పై ఇప్పటికీ స్పష్టత లేదు. ఇండియా-పాకిస్థాన్ మధ్య రాజకీయంగా నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా, 2027 వరకు ఇరు జట్లు న్యూట్రల్ వేదికలపై మాత్రమే మ్యాచ్‌లు ఆడేందుకు ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలోనే గత మార్చిలో జరిగిన చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం వహించినప్పటికీ, భారత్ తమ మ్యాచ్‌లన్నిటిని దుబాయ్‌లోనే ఆడి, విజేతగా నిలిచింది. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీసీఐ ఏ నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.ఒక దేశంగా.. మన దేశ భద్రత, సైనికుల ప్రాణాలు, జాతీయ గౌరవానికి ప్రాముఖ్యత ఇవ్వాల్సిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయిన తరుణంలో ఆ దేశంతో సాధారణ స్థాయిలో క్రీడలు జరుగడం భావోద్వేగపూరితంగా, నైతికంగా సరికాదని పలువురు పేర్కొంటున్నారు. క్రికెట్ వంటి ఆటలు దేశాల మధ్య పాజిటివ్ రిలేషన్స్‌ని పెంచగలవు అనేది వాస్తవమే. కానీ, ఉగ్రవాదానికి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మద్దతు ఇచ్చే దేశంతో సంబంధాలు కొనసాగించడాన్ని ఆటగాళ్లు, అభిమానులు కలిసిసామా న్య ప్రజలతో పాటు మాజీ క్రికెటర్లు సైతం తీవ్రంగా వ్యతిరేకించడంలో అర్థం ఉందని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు. అయితే ఆటగాళ్లకు, ఫ్యాన్స్‌కి ఇది ఒక ప్రతిష్టాత్మక పోరు. కోట్లాది మంది టీవీలకు అతుక్కుపోయి మ్యాచ్‌ని చూస్తుంటారు. క్రికెట్‌ను పూర్తిగా రాజకీయానికి వేరుగా చూడాలన్న వాదనలు ఉన్నాయి. ఉగ్రవాద దాడుల నేపథ్యంలో ఆ దేశంతో మ్యాచులు ఆడకూడదనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇటీవల జరిగిన ప్రపంచ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లోనూ టీమిండియా మాజీ ఆటగాళ్లతో కూడిన జట్టు పాకిస్తాన్‌తో ఆడేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈ దేశంతో మ్యాచ్ ఆడేది లేదని యువరాజ్ సింగ్ నేతృత్వంలోని జట్టు తేల్చిచెప్పింది.

# భారత చీఫ్‌కోచ్‌గా ధోని



ముంబై : భారత క్రికెట్ జట్టు చీఫ్ కోచ్‌గా మహేంద్రసింగ్ ధోనీ అయితే బాగుంటుందని మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా అభిప్రాయపడ్డాడు. ప్రస్తుత కోచ్ గౌతం గంభీర్ నేతృత్వంలో టీమ్‌ఇండియా మిశ్రమ ఫలితాలు సాధిసుందని, ధోనీ కోచ్ అయితే పరిస్థితిలో మార్పు రావచ్చని అన్నాడు. 2021 టీ20 ప్రపంచ కప్‌లో టీమ్‌ఇండియాకు మెంటార్‌గా వ్యవహరించిన ధోనీ.. ఐపీఎల్‌లో చెన్నైకి సారథ్యం వహిస్తున్న కారణంగా కోచింగ్ బాధ్యతలకు దూరంగా ఉంటున్నాడని తెలిపాడు. 'టీమ్‌ఇండియాకు కోచ్‌గా పని చేసేందుకు అతను ఆసక్తితో ఉన్నట్లు అనుకోవడం లేదు. కోచింగ్ అనేది క్లిష్టమైనది. సంవత్సరంలో దాదాపు 10 నెలలు కుటుంబానికి దూరంగా గడపాల్సి ఉంటుంది. అందుకే చాలా మంది క్రికెటర్లు కోచింగ్ వైపు మొగ్గుచూపడం లేదు. దేశ క్రికెట్‌కు ఏమైనా చేయాలనుకుంటే ధోనీ కోచ్‌గా వస్తే బెటర్' అని అన్నాడు.


# ఆటే ముఖ్యమని ప్రధానిని కూడా కలవలేదు

**- గవాస్కర్‌పై కర్సన్ ఘావ్రీ ప్రశంస**



**న్యూఢిల్లీ:** మ్యాచ్‌కు ముందు ఓ దేశ ప్రధాని ఆటగాళ్లను కలుసుకునేందుకు వస్తే.. ఎవరైనా ఉద్వేగంతో ఎదురుచూస్తారు. కానీ భారత బ్యాటింగ్ దిగ్గజం సునీల్ గవాస్కర్ మాత్రం తనకు ఆటే ముఖ్యమంటూ మైదానంలోకి వెళ్లాడట. ఈ విషయాన్ని సన్నీ సహచరుడు, మాజీ పేసర్ కర్సన్ ఘావ్రీ వెల్లడించాడు. "ఢిల్లీలో ఆస్ట్రేలియాతో టెస్టు మ్యాచ్‌కు ముందు అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఆటగాళ్లను కలుస్తాంని సమాచారం వచ్చింది. కానీ ఆయన రావడం ఆలస్యం కాగా అప్పటికే టాస్ పూర్తయి భారత్ బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమైంది.గవాస్కర్ ప్యాడ్లు కట్టుకుని సిద్ధంగా ఉన్నాడు. అప్పుడే డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చిన రాజ్‌సింగ్ దుంగార్పూర్ 'ప్రధాని వచ్చారు. మీరందరూ రండి. మూడు నిమిషాల్లో వచ్చేద్దాం' అని చెప్పాడు. అయితే సన్నీ మాత్రం 'మీరెళ్లండి.. నాకు నా బ్యాటింగ్, టీమ్ ముఖ్యం' అని అన్నాడు. బరిలోకి దిగి టీ బ్రేక్ వరకు ఆడాడు. అయితే ఆ రోజు ఆట చివర్లో ప్రధాని స్వయంగా గవాస్కర్‌ను కలుసుకునేందుకు మరోసారి రావడం విశేషం' అని ఘావ్రీ వివరించాడు.

# హెచ్‌సీఏ తాత్కాలిక చీఫ్ దల్జీత్‌పై సీఐడీకి ఫిర్యాదు




హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తాత్కాలిక అధ్యక్షుడు దల్జీత్ సింగ్, జాయింట్ సెక్రటరీ బసవరాజు, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్‌పై సీఐడీ చీఫ్ చారు సిన్హాకు ఆ సంఘం మాజీ కార్యవర్గ సభ్యుడు చిట్టి శ్రీధర్ ఫిర్యాదు చేశాడు. అమీర్‌పేట సీసీ, ఖాల్సా సీసీ అనే రెండు క్లబ్‌ల తరఫున దల్జిత్ 2018లో సంతకాలు చేసి చెక్‌లు ఇచ్చి, వార్షిక రెన్యువల్ ఫీజును చెల్లించాడని, ఇది మల్టిపుల్ క్లబ్‌ల కిందకు వస్తుందని శ్రీధర్ ఆరోపించాడు. లోథా నిబంధనల ప్రకారం ఒక సభ్యుడు ఒక క్లబ్‌లోనే ఉండాలని, తాత్కాలిక అధ్యక్షుడిగా అతడికి కొనసాగే హక్కు లేదని, తక్షణమే దల్జీత్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.ఇదే ఫిర్యాదును హెచ్‌సీఏ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న రిటైర్డ్ జస్టిస్ నవీంరావు, అంబుడ్స్‌మన్‌కు కూడా ఈమెయిల్ ద్వారా పంపించానని తెలిపారు. బసవరాజు అమీర్‌పేట క్లబ్ నుంచి హెచ్‌సీఏ ఎన్నికల్లో పోటీ చేయడానికి నిబంధనలను ఉల్లంఘించారని, అలాగే సునీల్ అగర్వాల్ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా ఉంటూ అతడి కుమారుడు హెచ్‌సీఏ తరఫున ఆడడం పరస్పర విరుద్ధ ప్రయోజనాల వస్తుందని శ్రీధర్ అన్నాడు.

# భారతీయుల కోసం ఓపెన్‌ఏఐ చౌకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ రూ. 399కే 'చాట్‌జీపీటీ గో'




భారతీయ వినియోగదారులకు ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఓపెన్‌ఏఐగుడ్ న్యూస్ చెప్పింది. 'చాట్‌జీపీటీ గో' పేరుతో సరికొత్త, చౌకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను మంగళవారం ప్రకటించింది. కేవలం రూ.399కే ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్ ద్వారా భారతీయ వినియోగదారులు అధిక వినియోగ పరిమితులు, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్‌లోడ్స్, ఎక్స్‌టెండెడ్ మెమరీ వంటి ప్రీమియం ఫీచర్లను తక్కువ ధరకే పొందవచ్చు.ఉచిత ప్లాన్‌తో పోలిస్తే 'చాట్ జీపీటీ గో'లో మెసేజ్ లిమిట్, ఇమేజ్ జనరేషన్, ఫైల్ లేదా ఇమేజ్ అప్‌లోడ్‌లు 10 రెట్లు ఎక్కువగా ఉండనున్నాయి. అంతేకాదు, మెమొరీ కూడా ఉచిత ప్లాన్‌తో పోలిస్తే రెండింతలు ఎక్కువగా ఉండనుంది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు డిమాండ్ దృష్ట్యా.. చాట్‌జీపీటీ గో పేరుతో కొత్త సేవల్ని తీసుకొచ్చినట్లు సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇండిక్ లాంగ్వేజీ సపోర్టుతో పాటూ.. ఈ సబ్‌స్క్రిప్షన్‌కి యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చని సంస్థ తెలిపింది.కాగా, భారత్‌లో ఇప్పటికే పలు ప్లాన్‌లు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. పవర్ యూజర్ల కోసం ఉద్దేశించిన 'చాట్‌జీపీటీ ప్లస్' ప్లాన్ ధర నెలకు రూ. 1,999గా ఉంది. ఇక నిపుణులు, ఎంటర్‌ప్రైజ్‌ల కోసం 'చాట్‌జీపీటీ ప్రో' ప్లాన్‌ను నెలకు రూ. 19,900 రుసుముతో అందిస్తోంది. వాటికి అదనంగా ఈ కొత్త సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ అందుబాటులో ఉండనుంది.

# యాపిల్ కళ్లు చెదిరే డీల్ బెంగళూరు కార్యాలయానికి రూ.1,000 కోట్లు అద్దె



భారత్‌లో ఐఫోన్ల తయారీని భారీగా పెంచడంపై దృష్టి సారించిన దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ సంస్థ.. తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. దేశీయంగా ఐఫోన్ ఉత్పత్తిని పెంచనున్నట్లు ఇప్పటికే యాపిల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే తాజాగా బెంగళూరు లో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది.డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్ కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్ లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది. 9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిందే. సుమారు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది.

# రద్దయిన పాలసీల పునరుద్ధరణ

**అక్టోబరు 17 వరకు అవకాశం: ఎల్ఐసీ**




**న్యూఢిల్లీ:** ఏవైనా కారణాలతో ప్రీమియం చెల్లించలేక మధ్యలోనే రద్దయిన పాలసీల పునరుద్ధరణకు భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) గడువు ఇచ్చింది. ఇందుకోసం ఈ నెల 18 నుంచి అక్టోబరు 17 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపడుతోంది. పాలసీ షరతులకు లోబడి ఇంకా పాలసీ గడువు ఉండి, ప్రీమియం చెల్లింపులు ఆపేసిన ఐదేళ్ల లోపు పాలసీలకు మాత్రమే ఈ పునరుద్ధరణ వర్తిస్తుంది. ఇందుకోసం చెల్లించాల్సిన లేటు ఫీజుల్లోనూ రూ.5,000 పరిమితికి లోబడి 30 శాతం వరకు రాయితీ ఇస్తారు. ఇంకా పాలసీ గడువు ఉండి, మధ్యలో ప్రీమియం చెల్లించడం ఆపేసిన అన్ని నాన్-లింక్డ్ బీమా పాలసీలను ఈ గడువులోగా పునరుద్ధరించుకోవచ్చని ఎల్ఐసీ తెలిపింది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలు కల్పిస్తూ బంగారం ధర గత కొన్ని రోజులుగా తగ్గుతూనే ఉంది. నిన్నటితో పోలిస్తే నేడు కూడా బంగారం ధరలు మళ్లీ స్వల్పంగా తగ్గాయి. గుడ్‌రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,01,160గా ఉంది. వెండి ధర మాత్రం స్వల్పంగా పెరిగి రూ.1,17,000కు చేరుకుంది. ఇక 10 గ్రాముల ప్లాటినం ధర రూ.37,850గా ఉంది.దేశంలోని వివిధ నగరాల్లో బంగారం (24కే,22కే,18కే) ధరలు ఇలా..చెన్నై: ?1,01,160బీ ?92,730బీ ?76,680 ముంబయి: ?1,01,160బీ ?92,720బీ ?75,860 ఢిల్లీ: ?1,01,320బీ ?92,890బీ ?76,000 కోల్‌కతా: ?1,01,170బీ ?92,740బీ ?75,880 బెంగళూరు: ?1,01,170బీ ?92,740బీ 75,880హైదరాబాద్: ?1,01,170బీ ?92,740బీ ?75,880కేరళ: ?1,01,170బీ ?92,740బీ 75,880పుణె: 1,01,170 92,74 75,880వడోదరా: ?1,01,220బీ ?92,790బీ 75,920అహ్మదాబాద్: 1,01,220 ?92,790బీ 75,920వివిధ నగరాల్లో వెండి ధరలుచెన్నై: 1,27,100 ముంబయి: 1,17,100ఢిల్లీ: 1,17,100 కోల్‌కతా: 1,17,100బెంగళూరు: 1,17,100 హైదరాబాద్: 1,27,100కేరళ: 1,27,100 పుణె: 1,17,100వడోదరా: 1,17,100 అహ్మదాబాద్: ?1,17,100గత కొన్ని రోజులుగా బంగారం ధరలు తగ్గుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బంగారంపై టారిఫ్‌లు ఉండవన్న ప్రకటన ఊరటనిచ్చింది. మరోవైపు, ఆర్బీఐ జోక్యంతో రూపాయి బలపడి బంగారం దిగుమతులు చవకగా మారాయి. దీంతో, దేశీయంగా ధరలు స్వల్పంగా తగ్గాయి. మరికొన్ని రోజుల పాటు ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# తెలుగు సినిమా పెద్ద దిక్కుగా చిరంజీవి పరిశ్రమ సంక్షోభంపై ప్రతినిధులతో చర్చలు



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత 15 రోజులుగా నెలకొన్న వేతన వివాదాలు, కార్మికుల పని పరిస్థితులపై అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. పరిశ్రమ సమ్మె దిశగా వెళ్తున్న తరుణంలో, ఆయన తన నివాసంలో 24 క్రాఫ్ట్‌ల ప్రతినిధులతో ఒక అత్యంత కీలక సమావేశాన్ని నిర్వహించారు. ఫిల్మ్ ఛాంబర్, ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యుల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభన నేపథ్యంలో పరిశ్రమ వర్గాలన్నీ చిరంజీవి వైపు చూశాయి. ఈ నేపథ్యంలోనే ఆయన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం దాదాపు రెండు గంటలకు పైగా కొనసాగింది. కేవలం ఒక సినీ నటుడిగా కాకుండా, పరిశ్రమలో దశాబ్దాల అనుభవం ఉన్న పెద్ద దిక్కుగా ఆయన ఈ చర్చలను ముందుకు నడిపించారు. ప్రతి క్రాఫ్ట్ నుండి వచ్చిన ప్రతినిధులు తమ సమస్యలను, ఆందోళనలను విన్నవించుకోవడానికి చిరంజీవి పూర్తి సమయం ఇచ్చారు. ఈ చర్చల సందర్భంగా, పరిశ్రమ నాయకత్వానికి, కార్మికులకు మధ్య పెరుగుతున్న అంతరం పట్ల చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే, దాని వెన్నెముక అయిన కార్మికులను గౌరవంగా, మర్యాదగా చూడాలి అని ఆయన నొక్కి చెప్పారు. శ్రమకు తగిన వేతనం, మెరుగైన పని పరిస్థితులు కల్పించడం వల్లనే పరిశ్రమ ముందుకు వెళ్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రతినిధులతో విన్న విషయాల ఆధారంగా.. చిరంజీవి నిర్మాతలు, కార్మిక సంఘాల నాయకులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ రెండు వర్గాల మధ్య సయోధ్య కుదిర్చి, సమస్యకు ఒక శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. టాలీవుడ్ క్లిష్ట సమయాల్లో చిరంజీవి లాంటి అగ్ర నటులు ముందుకు రావడం పరిశ్రమకు ఒక పెద్ద భరోసా అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బిగ్ అప్‌డేట్ రజనీకాంత్, కమల్ హాసన్‌లతో లోకేష్ కనగరాజ్ మల్టీస్టారర్



కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్) నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.

# నందమూరి కుటుంబంలో విషాదం జయకృష్ణ సతీమణి కన్నుమూత



టాలీవుడ్‌ని వరుస విషాదాలు వెంటడుతున్నాయి. సోమవారం కోట శ్రీనివాసరావు సతీమణి రుక్మిణి కన్నుమూసిందని వార్త నుంచి తేరుకునేలోపు టాలీవుడ్‌కి మరో షాక్ తగిలింది. తాజాగా నందమూరి కుటుంబంలో విషాదం నెలకొంది. దివంగత నటుడు నందమూరి తారక రామారావు పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ (62) అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. పద్మజ మృతి పట్ల నందమూరి, దగ్గుబాటి కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. ఆమె దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు స్వయానా సోదరి. అలాగే, సినీ నటుడు నందమూరి చైతన్య కృష్ణకు తల్లి. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కాగా.. పద్మజ అంత్యక్రియలు హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించనున్నారు


# వరుసగా పరాజయాలే



కియారా అద్వానీ హిందీలోనే కాదు తెలుగులోనూ సినిమాలు చేస్తూ తన సత్తా చాటుతోంది. ఈ యేడాది 'టాక్సిక్' మూవీతో శాండిల్ ఉడ్ లోకి కూడా అడుగుపెడుతోంది. కేవలం గ్లామర్ డాల్ గా కాకుండా వైవిధ్యమైన పాత్రలు చేస్తున్న కియారా అద్వానీ కెరీర్ లో 'వార్ -2'కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ సినిమాలో కియారా అద్భుతమైన యాక్షన్ సీన్స్ చేసింది. అయితే వాటి గురించి కాకుండా కేవలం ఆమె ధరించిన బికినీ గురించి మాత్రమే సోషల్ మీడియాలో అత్యధికంగా చర్చ జరిగింది. అయితే ఈ సినిమా పరాజయం పాలు కావడంతో కియారా అద్వానీ ఖాతాలో వరుసగా ఐదు చిత్రం చేరినట్టు అయ్యింది. కియారా అద్వానీ కెరీర్ మొదలై పదకొండు సంవత్సరాలు అవుతోంది. యేడాది రెండు, మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగులోనూ 'భరత్ అనే నేను', 'వినయ విధేయ రామ' చిత్రాలలో నటించింది. తాజాగా ఈ యేడాది ఆమె నటించిన 'గేమ్ ఛేంజర్' కూడా విడుదలైంది. చివరి రెండు సినిమాలు పరాజయం పాలయ్యాయి. అయితే... 2022లో వచ్చిన 'భోల్ భులయ్యా -2' తర్వాత కియారా అద్వానీకి చెప్పుకోదగ్గ సక్సెస్ దక్కలేదు. అదే యేడాది వచ్చిన 'జుగ్ జుగ్ జియో' 'గోవింద నామ్ మేరా' సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఇక 2023లో వచ్చిన 'సత్యప్రేమ్ కి కథ' కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. 2024లో అయితే కియారా నటించిన ఒక్క సినిమా కూడా విడుదల కాలేదు. ఈ యేడాది ఇప్పటికే 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ కాగా... తాజాగా 'వార్ 2' -2) కూడా అదే ఖాతాలో చేరింది. దాంతో కియారా వరుసగా ఐదు ఫ్లాప్స్ అందుకుని డబుల్ హ్యాట్రిక్ కు చేరువైందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. మరి త్వరలో విడుదల కానున్న యశ్ మూవీ 'టాక్సిక్' అయినా విజయం సాధించి, ఈ అందాల ముద్దుగుమ్మను సక్సెస్ ట్రాక్ ఎక్కిస్తుందేమో చూడాలి. కియారా అద్వానీ జీవితంలో ఈ మధ్య కాలంలో జరిగిన ఆనందకర సంఘటన ఏదైనా ఉందంటే జూలై 15న ఆమె అందాల బిడ్డకు జన్మనివ్వడమే!

## రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్' మూవీ సెట్లో ఫుడ్ పాయిజన్

# ఆసుపత్రి పాలైన 120 మంది




బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న ధురంధర్ మూవీ సెట్స్‌లో అపశృతి చోటుచేసుకుంది. కలుషిత ఆహారం తిని దాదాపు 120 మందికి పైగా సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. దీంతో వీరిని ఆసుపత్రికి తరలించగా.. కార్మికులందరి ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. ధురంధర్ మూవీ షూటింగ్ కోసం వీరందరూ లేహ్‌కి వచ్చినట్లు తెలుస్తుంది. ఇక ఈ ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిల్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు . రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్'. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.


# 'హరిహర వీరమల్లు' కోసం ప్రభుత్వ నిధులు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.విజయ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పవన్ కళ్యాణ్ ఇటీవల నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'హరిహర వీరమల్లు' సినిమా ప్రమోషన్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులను వాడుకుని దుర్వినియోగం చేశారని ఆయన తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ ఆరోపణలపై సీబీఐతో విచారణ జరిపించాలని ఎస్.విజయ్ కుమార్ హైకోర్టుని కోరారు. అయితే విజయ్ కుమార్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. కేసు విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ న్యాయవాదుల పేర్లను చేర్చాల్సిందిగా రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ కేసు తదుపరి విచారణను హైకోర్టు వారం రోజుల పాటు వాయిదా వేసింది.

## వరుసగా అవకాశాలు అందుకుంటున్న కుర్రభామ

# శివాని నాగరం లేటెస్ట్ పిక్స్



టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. ఈ క్రమంలోనే శివాని నాగరం అనే ముద్దుగుమ్మ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఈ అమ్మడు కేవలం నటి మాత్రమే కాదు గాయని , కూచిపూడి నృత్యకారిణి కూడా.. ఈ ముద్దుగుమ్మ 2024లో విడుదలైన "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రంలో ఆమె సుహాస్ సరసన లక్ష్మి పాత్రలో నటించి, తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. శివాని ఈ అవకాశాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చిన ఆడిషన్ మెసేజ్ ద్వారా పొందింది, మొదట హీరోయిన్ స్నేహితురాలి పాత్ర కోసం వెళ్లి, తర్వాత హీరోయిన్‌గా ఎంపికైంది. ఆమె ప్రస్తుతం "లిటిల్ హార్ట్స్" అనే సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా, శివాని గాయనిగా కూడా తన ప్రతిభను చూపించింది, "ఆరంభం" అనే సినిమాలో "అమాయకంగా" అనే పాటను ఆలపించింది, ఇది ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ.. తన ఫోటోలతో అభిమానులను ఆకర్షిస్తోంది. ఆమె తన సహజమైన అందం, నటనా నైపుణ్యంతో యువతలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంటుంది. శివాని హైదరాబాద్‌కు చెందిన తెలుగు అమ్మాయి. తెలుగు నటీమణులకు సినిమా రంగంలో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటుంది ఈ భామ. ఆమె కూచిపూడి నృత్యంలో శిక్షణ పొంది, పిల్లలకు సంగీతం నేర్పిస్తుంది. భవిష్యత్తులో కథలో కీలకమైన, ప్రతిభను చాటే పాత్రలను చేయాలని ఆమె ఆసక్తి చూపిస్తోంది. ప్రస్తుతం సుహాస్ సరసన హే భగవాన్ అనే సినిమాలో నటిస్తుంది. సోషల్ మీడియాలో ఈ చిన్నదాని ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి.

Printed, Published & Owned by B.srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964, : .